Bhavani Publication Trust
https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు
The people's Verdict
తెలుగు జాతీయ దినపత్రిక

PRAJA TELEVISION
The People's Favour
మా యూట్యూబ్ చానల్‌ను సపోర్ట్ చేయండి
8309979541
రిపోర్టర్లు కావలెను
అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన
ప్రజా టెలివిజన్
యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622
ప్రజా టెలివిజన్
తాజా వార్తలు, అప్‌డేట్,
లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 26 | సంచిక : 195 | హైదరాబాద్ | సోమవారం 08 జూన్ 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-
Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR



## ఐరాస అవార్డు అందుకున్న అభిలాష

### మేజర్ అభిలాషను ప్రశంసించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

ఐక్యరాజ్యసమితి/న్యూఢిల్లీ: భారత్‌కు చెందిన మేజర్ అభిలాష బారక్ ఐరాస సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్ నుంచి యూఎన్ మిలటరీ జెండర్ అడ్వొకేట్ ఆఫ్ ది ఇయర్ అవార్డు' అందుకున్నారు. భారత ఆర్మీలో మొట్టమొదటి మహిళా హెలికాప్టర్ పైలట్‌గాను అభిలాష గతంలో చరిత్ర సృష్టించారు. ఈమె లెబనాన్‌లో శాంతిపరిరక్షక విధులు నిర్వహించే భారత బెటాలియన్‌లో ఎంగేజ్‌మెంట్ టీమ్ కమాండర్, జెండర్ ఫోకల్ పాయింట్‌గా మేజర్ అభిలాష బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. శాంతి పరిరక్షక దళంలో పనిచేసే మహిళల పాత్ర ఎంత కీలకమైందో నిరూపించేందుకు గాను ఆమె చేసిన కృషికి ఈ గుర్తింపు లభించింది. 'మీరు సేవ చేసే వారికి, మీతో కలిసి సేవలందించే వారికి ఆదర్శం గా నిలిచారంటూ పురస్కారం ప్రదానం సందర్భం గా ఐరాస సెక్రటరీ జనరల్ గుటెరస్ వ్యాఖ్యానించారు. కలలకు, నాయకత్వానికి, ధైర్యానికి, మానవాళికి సేవ చేయాలనే సంకల్పానికి లింగబేధం లేదని ఆయన పేర్కొన్నారు. కాంగో, దక్షిణ సూడాన్‌లలో విధుల్లో

- మిగతా 2వ పేజీలో




# అభివృద్ధికి కలసిరండి

## ఎన్నికలప్పుడే రాజకీయాలు చేద్దాం: ఉప్పల్ భగాయత్ సభలో రేవంత్‌రెడ్డి

హైదరాబాద్ అంతర్జాతీయ నగరమని చెప్పుకుంటే సరిపోతుందా?

ఆ మేరకు అభివృద్ధి జరగాలి.. మూసీలో మురికి వల్లే ఈ భూములకు విలువ లేదు

కొడంగల్‌లో ఓడిపోయాక, మల్కాజిగిరిలో ఆశీర్వదించి ఎంపీగా గెలిపించారు

కిషన్‌రెడ్డి గారూ అనుమతులు తెండి.. గండపెండేరం తొడుగుతామని వెల్లడి

మల్కాజిగిరి ఎంపీగా గెలిపించినప్పుడు వేరే ప్రభుత్వం ఉన్నందున మీరు ఆశించిన అభివృద్ధి చేయలేకపోయాను. కానీ ఇప్పుడు సీఎంగా ఉన్నా. రాజకీయాలకతీతంగా ఎన్ని నిధులైనా, ఎన్ని అనుమతులైనా ఇచ్చే బాధ్యత నాది. రోడ్లు, తాగునీరు, చెరువుల పునరుద్ధరణ, సుందరీకరణ, మెట్రో విస్తరణ తదితరమైనవి ఏవి కావాలన్నా చేసేందుకు సిద్ధంగా ఉన్నా. అన్ని రాజకీయపార్టీల ప్రతినిధులకు సూచిస్తున్నా. ఎన్నికలప్పుడే రాజకీయాలు చేద్దాం. కావాల్సినవి అడిగి సాధించుకోండి.

- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, జూన్ 07 (ప్రజాతీర్పు):

కొడంగల్‌లో ఓడిపోయాక, రాజకీయంగా ఎదురుదెబ్బ తగిలిన సమయంలో మల్కాజిగిరిలో ఆశీర్వదించి ఎంపీగా గెలిపించారన్నారు. అక్కడి నుంచే సీఎం వరకు రాగలిగానన్నారు. హైదరాబాద్‌ను అంతర్జాతీయ నగరంగా అభివృద్ధి చేసేందుకు రాజకీయాల కతీతంగా సహకరించాలని కోరారు. శనివారం ఉప్పల్ భగాయత్ లేఔట్ ఫేజ్--3లో మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ భవనం, టీకేఆర్ జంక్షన్ ఫ్లైఓవర్, ఏఓసీ సెంటర్ చుట్టూ ప్రత్యామ్నాయ రహదారులు, వంద పడకల ఆస్పత్రి పనులకు శంకుస్థాపనల శిలాఫలకాలను రేవంత్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉప్పల్ భగాయత్‌లో నిర్వహించిన బహిరంగసభలో ఆయన

- మిగతా 2వ పేజీలో




## మా పోరాటం ఆగదు

- ధర్మేంద్ర ప్రధాన్ పదవి నుంచి దిగిపోవాల్సిందే
- విద్యా వ్యవస్థలో సమూల మార్పు కోసం ఎజెండా
- కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కే

ఛత్రపతి శంభాజీనగర్: జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షల్లో అవకతవకల నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో రాజీనామా చేయించాల్సిన బాధ్యత ప్రధాని నరేంద్ర మోదీపై ఉందని కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కే తేల్చిచెప్పారు. ధర్మేంద్ర ప్రధాన్ పదవి నుంచి తప్పుకొనేదాకా తమ పోరాటం ఆగదని పేర్కొన్నారు. ఆదివారం మహారాష్ట్రలోని ఛత్రపతి శంభాజీనగర్‌లో అభిజిత్ దీప్కే మీడియాతో మాట్లాడారు. దేశంలో గత 12 ఏళ్లుగా

- మిగతా 2వ పేజీలో



## 'పొరుగు'తో పోలిస్తే అగ్గువే!

- ఒక్కో సిలిండర్ సరఫరాపై రూ.1,600 ఖర్చు
- కేంద్రమే రూ.700 వరకు భారం మోస్తున్నది..
- సిలిండర్ ధర పెంపును సమర్థించుకున్న కేంద్రం

న్యూఢిల్లీ, జూన్ 7: గృహ వినియోగ ఎల్పీజీ ధరల పెంపును కేంద్ర ప్రభుత్వం సమర్థించుకుంది. పొరుగు దేశాలైన పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్‌లో సిలిండర్ ధరల కంటే భారత్‌లో తక్కువ ధరకే సిలిండర్ అందిస్తున్నామని ఆదివారం పేర్కొంది. 14.2 కేజీల డొమెస్టిక్ సిలిండర్ ధరలను రూ. 29 పెంచుతున్నట్లు శనివారం అర్ధరాత్రి ప్రభుత్వం ప్రకటించింది. ప్రధానమంత్రి ఉజ్వల యోజన లబ్ధిదారులకు సిలిండర్ రూ. 642కు లభించనుంది. అమెరికా, ఆస్ట్రేలియా, కెనడా వంటి అభివృద్ధి చెందిన దేశాల్లో చెల్లించే ధర కంటే చాలా తక్కువ ధరకే మనకు గ్యాస్ లభిస్తుందని కేంద్ర ప్రభుత్వం ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ పెంపుతో ఢిల్లీలో

- మిగతా 2వ పేజీలో

## రేవంత్.. గురువుకు తొత్తు

### నీటి హక్కులపై తెలంగాణకు ద్రోహం

నల్లమలసాగర్, పాలమూరుకు ఎలా లింక్ పెడుతారు?

నదుల అనుసంధానంతో రాష్ట్రానికి ఎలాంటి ప్రయోజనం ఉండదు

ప్రజా పోరాటానికి బీఆర్ఎస్ సిద్ధం : హరీశ్‌రావు

హైదరాబాద్, జూన్ 7: తెలంగాణకు ట్రిబ్యునల్ ద్వారా సంక్రమించిన నీటి హక్కులపై రాజీపడటం ఎత్తుగడ కాదని, గురువుకు తొత్తుగా మారి రాష్ట్రానికి సీఎం రేవంత్‌రెడ్డి ద్రోహం చేస్తున్నారని మాజీ మంత్రి హరీష్‌రావు విమర్శించారు. గోదావరిని నల్లమల సాగర్ ప్రాజెక్టుకు, పాలమూరు ప్రాజెక్టుకు లింకు పెట్టడం అంటే తెలంగాణ జల హక్కులను కాలరాయడమే అని స్పష్టం చేశారు. సమాధానం చెప్పలేనప్పుడు, బూతులు మాట్లాడటం రేవంత్‌కు అలవాటేనన్నారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో

- మిగతా 2వ పేజీలో




# నన్ను ఆపేటోడే పుట్టలేదు

## రేవంత్ తాటాకు చప్పుళ్లకు భయపడను

ఆయనలా పది పార్టీలు మారలే.. నా చావు, నా పుట్టుక బీజేపీలోనే..

రేవంత్‌కు ముందుంది మొసళ్ల పండుగ.. రాహుల్ ఈ జన్మలో ప్రధాని కాలేడు

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఘాటు వ్యాఖ్యలు



హైదరాబాద్, జూన్ 7: 'పొలిమేర దాటకుండా నన్ను ఆపేవాడు ఇంకా పుట్టలేదు. ముఖ్యమంత్రి తాటాకు చప్పుళ్లకు భయపడేందుకు నేనేం కేసీఆర్‌ను కాదు' అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన మీడి యా సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డిపై ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు. రేవంత్ లాగా నేను పది పార్టీలు మారలేదని.. నా పు ట్టుక, చావు రెండూ బీజేపీలోనే అని స్పష్టం చేశారు. చీతాను ఏంటో తెలంగాణ ప్రజలకు తెలుసని, నువ్వు ఎంత రెచ్చగొట్టినా తొందరపడనని, అన్నింటికీ సమయమే సమా ధానం చెబుతుందన్నారు. రాష్ట్రానికి రావాలంటే తనకు రేవంత్ సర్టిఫికెట్ అవసరం లేదని, ఆయనకు ముందుంది మొసళ్ల పం డుగ అని హెచ్చరించారు. తన ఇంటి ఎదుట ధర్నా చేస్తానని బెదిరిస్తున్నాడని.. హామీలు నెరవేర్చకపోతే దళితులు, బీసీలు రేవంత్‌రెడ్డి ఇంటి ఎదుట ధర్నాలు చేస్తారని హెచ్చ రించారు. ముఖ్యమంత్రి రాజకీయ నైరాశ్యం లో ఉన్నారని విమర్శించారు. ఆయన మాటలు కొండలు,

- మిగతా 2వ పేజీలో



పరిహారం చెల్లించకుండా రైతులకు

## ప్రభుత్వం అన్యాయం

### భాజపా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు

హైదరాబాద్: కోహెడలో పండ్ల మార్కెట్ ప్రాజెక్టు కోసం సర్కారు రైతుల నుంచి భూములు సేకరించి, వారికి నష్టపరిహారం చెల్లించకుండా అన్యాయం చేస్తోందని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్ రావు ఆరోపించారు. ఆదివారం

- మిగతా 2వ పేజీలో

# అందుకే ఇంత అరాచకం

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి హిట్లర్ ఆదర్శమట

- 'హైడ్రా' హంతక ముఠాలాంటిది
- సీఎం ఫాసిస్ట్ మనస్తత్వం ఇప్పుడు దేశానికి అర్థమైంది
- మాకు అంబేద్కర్, మహాత్మాగాంధీ, జయశంకర్ సార్ ఆదర్శం
- మా పాలన రాజ్యాంగ స్ఫూర్తితో సాగింది హిట్లర్.. నియంతృత్వ చర్యలతో కాదు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్




హైదరాబాద్, జూన్ 7: ప్రపంచంలోనే అత్యంత క్రూరు డైన నియంత హిట్లర్ ఆదర్శం కాబట్టే రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో ఇన్ని అరాచకాలు చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెం ట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రేవంత్ ఏర్పాటుచేసిన 'హైడ్రా' ఓ హం తక ముఠా లాంటిదని, సీఎం నిరంకుశ, ఫాసిస్ట్ మనస్తత్వం ఇప్పుడు దేశానికి అర్థమైందని ఎద్దేవా చేశారు. రేవంత్‌రెడ్డి వైఖరిని కాంగ్రెస్ హైకమాండ్ సమర్థిస్తుందా? సమాధానం చెప్పాలని స్పష్టం చేశారు. మాకు అంబేద్కర్, మహాత్మాగాంధీ, జయశంకర్ సార్ ఆదర్శమని, మా పదేండ్ల పాలన రాజ్యాంగ స్ఫూర్తితో సాగిందని, మీలాగా హిట్లర్ వంటి నియంతృత్వ చర్యలతో కాదని వివరించారు. రేవంత్‌రెడ్డి నియంతృత్వ పోకడల పై తెలంగాణ సమాజం తిరగబడే రోజు లు దగ్గర్లోనే ఉన్నాయని, 'హిట్లర్ హటా వో.. తెలంగాణ బచావో' పోరాటం తప్పదని కేటీఆర్ హెచ్చరించారు. బెంగుళూ రు వేదికగా జరిగిన 'ది హిందూ' సదస్సులో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై ఆదివారం ఎక్స్‌వేదికగా కేటీఆర్ స్పందిస్తూ.. తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రంలో

- మిగతా 2వ పేజీలో

# మా పోరాటం ఆగదు

(మొదటి పేజీ తరువాయి)

రాజకీయాలు కేవలం హిందూ--ముస్లిం ఎజెండా చుట్టూ తిరుగుతున్నాయని ఆక్షేపించారు. ప్రభుత్వ ప్రాధాన్యతలు ఇప్పటికైనా మారాలని, నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసిన తర్వాత దేశంలో విద్యా వ్యవస్థలో సమూల మార్పు కోసం ఎజెండాను రూపొందిస్తామని పేర్కొన్నారు. ఆదివారం ఉదయం ఛత్రపతి శంభాజీనగర్‌లోని సొంత ఇంటికి చేరుకున్న అభిజిత్ దీప్కేకు ఘన స్వాగతం లభించింది. కుటుంబ సభ్యులు ఆయనకు స్వాగతం పలికారు. రష్యా, ఉక్రెయిన్ మధ్య యుద్ధాన్ని ఆపగలిగే శక్తి ఉన్న ప్రధాని మోదీ మన దేశంలో పేపర్ లీక్‌ను ఆపలేరా? అని దీప్కే ప్రశ్నించారు. జెన్ జెడ్ యువత ఎవరికీ భయపడబోరన్న సంగతి శనివారం నాటి జంతర్‌మంతర్ ధర్నాతో తెలిసిపోయిందన్నారు. తప్పులు జరిగితే యువత ప్రశ్నిస్తూనే ఉంటుందని ఉద్ఘాటించారు. ఈ ధర్నాకు 7,000 మంది హాజరయ్యారని, తమ ఉద్యమం ఇక దేశవ్యాప్తంగా విస్తరిస్తుందని స్పష్టంచేశారు. త్వరలోనే ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. నీట్--యూజీ పేపర్ లీక్ వల్ల లక్షల మంది నష్టపోయారని ఆవేదన వ్యక్తంచేశారు. ఎవరూ బాధ్యత తీసుకోకపోతే వ్యవస్థ సక్రమంగా ఎలా పనిచేస్తుందని ప్రశ్నించారు. దీప్కే ఇంటి వద్ద పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు.

### ఇది ట్రైలర్ మాత్రమే

జంతర్‌మంతర్ ధర్నా ఒక ట్రైలర్ మాత్రమేనని అభిజిత్ దీప్కే వ్యాఖ్యానించారు. ధర్నాకు హాజరైనవారికి ఆదివారం 'ఎక్స్'లో కృతజ్ఞతలు తెలియజేశారు. ధర్మేంద్ర ప్రధాన్‌ను 7 రోజుల్లోగా పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. లేకపోతే మహా ఉద్యమం తప్పదని హెచ్చరించారు. శనివారం జరిగిన ధర్నాకు చరిత్రాత్మక ఘట్టంగా అభివర్ణించారు. విద్యా వ్యవస్థకు సంబంధించిన సమస్యలపై విద్యార్థులు, యువతలో పెరుగుతున్న ఆగ్రహాన్ని ఈ ధర్నా ఒక ప్రతీకగా నిలిచిందన్నారు. ఈ శాంతియుత నిరసన కార్యక్రమం ప్రభుత్వానికి ఒక ట్రైలర్‌ను చూపించిందని వివరించారు. ప్రజలంతా కలిసికట్టుగా గళాన్ని వినిపించకపోతే వ్యవస్థలో ఆశించిన మార్పు రాదని తేల్చిచెప్పారు.

# 'పొరుగు'తో పోలిస్తే అగ్గువే!

(మొదటి పేజీ తరువాయి)

రూ. 913 ఉన్న సిలిండర్ ధర రూ. 942కు చేరింది. గత మూడు నెలల్లో రూ. 89 పెంచింది. పశ్చిమాసియా, హోర్ముజ్ జలసంధిలో నెలకొన్న సంక్షోభ పరిస్థితుల వల్ల ఎల్పీజీ ధరల పెరుగుదలకు కారణమని కేంద్రం తెలిపింది. భారత్ తన ఎల్పీజీ అవసరాలలో 60 శాతాన్ని దిగుమతి చేసుకుంటుంది. సంక్షోభం తీవ్రతరం అయినప్పటి నుంచి ప్రస్తుతం వరకు ఎల్పీజీ బెంచ్ మార్క్ 46 శాతం పెరిగిందని ఆ ప్రకటనలో స్పష్టం చేసింది. ఈ పెరుగుదల వల్ల గృహ వినియోగ సిలిండర్ సరఫరా ఖర్చు రూ. 1600 దాటిందని, అయినా ప్రభుత్వం ప్రజలను దృష్టిలో ఉంచుకొని స్వల్ప పెరుగుదలకు నిర్ణయించిందని తెలిపింది. ప్రతీ సిలిండర్‌పై రూ. 700 భారాన్ని ప్రభుత్వమే మోస్తుందని కేంద్ర ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ఉజ్వల యోజన కింద 10.58 కోట్ల లబ్ధిదారులకు ప్రతీయేటా నాలుగు సిలిండర్‌కు రూ. 300 సబ్సిడీని అందజేస్తున్నామని ప్రభుత్వం స్పష్టం చేసింది. గృహాలు, ఆసుపత్రులు, విద్యాసంస్థలు వంటి కీలక సేవలకు ఎల్పీజీ సరఫరాకు అత్యధిక ప్రాధాన్యతనిస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది. ప్రభుత్వ చమురు మార్కెటింగ్ సంస్థలు రూ. 60వేల కోట్ల భారాన్ని భరించాయని, అంతర్జాతీయ ఖర్చు రూ. 41,338గా ఉందని స్పష్టం చేసింది. సంస్థలకు రూ. 30వేల కోట్ల పరిహారాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. అంతర్జాతీయ అనిశ్చిత పరిస్థితులు, ధరల్లో హెచ్చుతగ్గులున్నప్పటికీ ప్రజలపై భారం పడకుండా ముందుకు వెళుతుందని స్పష్టం చేసింది.

## పరిహారం చెల్లించకుండా రైతులకు

# ప్రభుత్వం అన్యాయం

(మొదటి పేజీ తరువాయి)

భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. "కోహెడలో సర్వే నంబర్ 167/1లో 239 ఎకరాల విస్తీర్ణంలో పండ్ల మార్కెట్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఇప్పటికే ఆ ప్రాంతంలో ఫ్రూట్ మార్కెట్ అందుబాటులో ఉంది. అయినప్పటికీ పక్కనే ఉన్న రైతుల భూములను సేకరించి, వాటిని ఇతర ప్రయోజనాల కోసం వినియోగించే ప్రయత్నం జరుగుతోంది. ఈ భూసేకరణను రైతులు మొదటి నుంచే వ్యతిరేకిస్తున్నారు. మార్కెట్ శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్యమంత్రి రాకముందే ఆ ప్రాంతంలోని రైతులను పోలీసులు అరెస్టు చేసి ఠాణాలో నిర్బంధించారు. కార్యక్రమం పూర్తయ్యాక సాయంత్రం వారిని విడుదల చేశారు. రైతులు తమ హక్కుల కోసం ప్రశ్నిస్తే వారిని అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం. పరిహారం చెల్లించాకే మార్కెట్ నిర్మాణ పనులు చేపట్టాలి" అని రామచందర్‌రావు హెచ్చరించారు.

### కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు అనేక అంశాల్లో వైఫల్యం చెందిందని ఈ విషయాన్ని భాజపా శ్రేణులు ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు పదాధికారులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఆదివారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర ఇన్‌ఛార్జి అభయ్ పాటిల్, రాష్ట్ర సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారీతో పాటు పార్టీకి చెందిన పలువురు ముఖ్య నేతలు, పదాధికారులతో రామచందర్‌రావు సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతం, సంస్థాగత కార్యక్రమాలు, ప్రజా సమస్యలపై చేపట్టాల్సిన ఉద్యమాలు, రానున్న రోజుల్లో పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించాల్సిన కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు.

### నదీ జలాలపై అవగాహన

గోదావరి, కృష్ణా నదీ జలాలు, ప్రాజెక్టులపై భాజపా రాష్ట్ర అధికార ప్రతినిధులు, మీడియా ప్యానలిస్ట్‌లకు భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సాగు నీటి రంగ నిపుణుడు విశ్రాంత చీఫ్ ఇంజినీర్ శ్యామ్ ప్రసాద్‌రెడ్డి వివిధ సాగునీటి ప్రాజెక్టులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

# ఐరాస అవార్డు అందుకున్న అభిలాష

(మొదటి పేజీ తరువాయి)

ప్రాణత్యాగం చేసిన భారత ఆర్మీకి చెందిన నాయిబ్ సుబేదార్ సుజీత్ కుమార్ ప్రధాన్, లాన్స్ హవల్దార్ హర్బజన్ సింగ్‌లకు గుటెర్రస్ 'డ్యాగ్ హామర్‌షోల్డ్' పురస్కా రాలను ప్రదానం చేశారు. వారి తరఫున ఐరాసలో భారత శాశ్వత ప్రతినిధి పి.హరీశ్ అందుకు న్నారు. శాశ్వత శాంతి నెలకొన్నప్పుడు మాత్రమే ప్రతి గొంతు వినిపిస్తుంది.

ప్రతి వ్యక్తికి సాధికారత సాధ్యమవతుందని అవార్డు అందుకున్న మేజర్ అభిలాష పేర్కొన్నారు. మేజర్ గవానీ, మేజర్ రాధిక తర్వాత ఈ గౌరవం అందుకున్న మూడో భారత్ మహిళా అధికారి మేజర్ అభిలాష. అవార్డు అందుకున్న మేజర్ అభిలాష బరాక్‌ను ప్రధాని మోదీ అభినందించారు. మేజర్ అభిలాష అందించిన విశిష్ట సేవలకు, ఐరాస శాంతి పరిరక్షక దళాలకు భారత్ అందిస్తున్న చేయూతకు దక్కిన గౌరవంగా ఆయన ఎక్స్‌లో అభివర్ణించారు.

# అభివృద్ధికి కలసిరండి



(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడారు. రాజకీయ స్వార్థం, ఎన్నికల లబ్ధి కోసం మూడు కార్పొరేషన్లు చేశానని కొందరంటున్నారు కానీ, పరిపాలన సౌలభ్యం, అన్ని ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం కోసం చేశానని తెలిపారు. క్యూర్ పరిధిలోని 2,100 చదరపు కిలోమీటర్ల పరిధిలో నివసిస్తున్న 1.34 కోట్లమంది ప్రజల సదుపాయాల కోసం జీహెచ్ఎంసీ, ఎంఎంసీ, సీఎంసీ కార్పొరేషన్లుగా, అదే మాదిరిగా పోలీసు వ్యవస్థను వికేంద్రీకరించినట్లు చెప్పారు. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్‌ను పదేకరాల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మిచుకుంటున్నామని, రూ. 1,511 కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నట్లు చెప్పారు.

### కనీస కనికరం ఉండొద్దా?

'గుజరాత్ అహ్మదాబాద్‌లో సబర్మతి రివర్‌ఫ్రంట్, ఢిల్లీలో యమునానది, యూపీలో గంగానది రివర్‌ఫ్రంట్‌ను మీరు అభివృద్ధి చేసుకోవచ్చు కానీ.. మనం మూసీనది ప్రక్షాళన చేయొద్దా? అని అడ్డంపడుతున్న వారిని అడుగుతున్నా' అని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. గండిపేట నుంచి గౌరెల్లి వరకు, 55 కి.మీ. ప్రక్షాళన చేసి మూసీని అంతర్జాతీయస్థాయిలో అభివృద్ధి చేసి తీరతానన్నారు. 'న్యూయార్క్, న్యూజెర్సీ మధ్యనున్న రివర్‌ఫ్రంట్ దగ్గర ఒక్కో అపార్ట్‌మెంట్ వందల కోట్ల విలువ ఉంది. ఇక్కడ మురికి వల్లే ఈ భూములకు విలువ లేదు. ఇక్కడ ప్రజలు నివసించడం లేదు. నల్లగొండ ప్రజలను కాలుష్యం కాటేస్తుంటే కనికరం చూపాల్సిన బాధ్యత ప్రభుత్వానికి లేదా' అని చెప్పారు. ఆలేరు, భువనగిరి, ప్రాంతాల్లోని ప్రజలు కొత్తగా పెళ్లయిన వారికి గర్భధారణ సమస్యలొస్తాయని, కలుషిత నీరు, ఆహారంతో కడుపుకోతకు గురవుతారని పట్టణానికి పంపిస్తున్నారన్నారు. ఫ్లోరైడ్, మూసీ కాలుష్యం, చచ్చిన శవాల కళేబరాలు కొట్టుకువస్తుంటే, అక్కడి ప్రజలు ప్రక్షాళన చేయాలని కోరారని చెప్పారు.

### సింగపూర్, న్యూయార్క్‌తో పోటీ

నాగోల్ నుంచి నేరుగా శంషాబాద్ విమానాశ్రయం వెళ్లేందుకు నాగోల్ జంక్షన్-- ఎల్‌బీనగర్ --ఒవైసీ హాస్పిటల్--చాంద్రాయణగుట్ట--రాజేంద్రనగర్--ఎయిర్‌పోర్ట్ వరకు మెట్రో విస్తరణ చేయాల్సిందేనన్నారు. అంతేకాదు, ఎల్‌బీనగర్ -- హయత్‌నగర్ వరకు కూడా చేయాలన్నారు. మెట్రోను 122 కి.మీ.వరకు పొడిగించాల్సి ఉందన్నారు. అంతర్జాతీయనగరం చేయాలని తాను ప్రయత్నిస్తుంటే, అన్ని అనుమతులొచ్చాక , ఇక్కడి నుంచి మంత్రిగా చేస్తున్నాయన పోయి పుల్లలు పెట్టి అర్ధంతరంగా ఆపారని ఆరోపించారు. ఓఆర్ఆర్ వచ్చినందుకు అంతర్జాతీయ నగరంగా మారిందని.. రీజినల్ రింగ్‌రోడ్ వస్తే 360 కిలోమీటర్ల అభివృద్ధి జరిగితే, ప్రపంచంలోనే పోటీపడే సింగపూర్, టోక్యో, న్యూయార్క్‌లాంటి నగరాలతో హైదరాబాద్ పోటీ పడుతుందన్నారు. అంతర్జాతీయ నగరమని చెప్పుకుంటే సరిపోదని, ఆమేరకు అభివృద్ధి జరగాలన్నారు. జెడ్పీటీసీ నుంచి తాను ఈ స్థాయికి ఎదగడానికి ఆడబిడ్డలే కారణమని, తన ప్రతిసభలో వారికి ముందు కూర్చునే అవకాశం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, దామోదర రాజనర్సింహ, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్యూర్--1 యాప్‌ను సీఎం ప్రారంభించారు. ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్‌కు బండారి రాజిరెడ్డిపేరు పెట్టామని, చౌరస్తాలో విగ్రహం కూడా ఏర్పాటు చేస్తామన్నారు.

### కిషన్‌రెడ్డి గారూ ఉపన్యాసాలు ఆపండి...

'హైదరాబాద్‌కు రెండో దశ మెట్రో రావాల్సిందే. ట్రిపుల్ ఆర్‌కు అనుమతులివ్వాల్సిందే. మూసీ ప్రక్షాళన జరగాల్సిందే. రాష్ట్రంలో పండించిన పంటలను మొత్తం కొనాల్సిందే. వీటన్నింటికీ నువ్వు సహకరించకపోతే బరాబర్ నీ సంగతి చూస్తాం' అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని ఉద్దేశించి సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. 'నీ పార్టీకి నువ్వు ఎప్పుడూ పనిచేయలేదని మీ కార్యకర్తలే అంటున్నారు. మా సార్ బీజేపీలో ఉంటూ బీఆర్ఎస్ చెప్పింది వింటారని చెబుతున్నారు. ఇక నువ్వు పార్టీ మారాల్సిన అవసరం ఏముంది? ఉపన్యాసాలు ఆపండి కిషన్‌రెడ్డి గారూ..' అని రేవంత్ వ్యాఖ్యానించారు. రెండున్నరేళ్లుగా తాను కాలికి బలపం కట్టుకొని 50 సార్లు ఢిల్లీ వెళ్లినా, ఐదుసార్లు మోదీని కలిసినా ఏ అనుమతులూ రాకపోవడానికి కారణం కిషన్‌రెడ్డే అని తెలిసిందన్నారు. వీటికి అనుమతులు తీసుకురా.. లక్ష మంది సమక్షంలో ఎల్‌బీ స్టేడియంలో శాలువా కప్పి గండపెండేరం తొడుగుతామన్నారు. ప్రజలు అమాయకులు కాదని, ఓసారి అంబర్‌పేటలో వారేంటో చూపించారన్నారు. ఇప్పటికైనా సహకరించాలని, లేని పక్షంలో 15 తర్వాత కార్యాచరణ ఉంటుందని హెచ్చరించారు.

# అందుకే ఇంత అరాచకం

(మొదటి పేజీ తరువాయి)



అక్రమ నిర్మాణాల కూల్చివేతల కోసం ఏర్పాటుచేసిన 'హైడ్రా' సంస్థకు, దాని పనితీరుకు జర్మనీ నియంత ఆడాల్ఫ్ హిట్లర్ చర్యలే స్ఫూర్తి అని ముఖ్యమంత్రి బహిరంగంగా ఒప్పుకోవడంపై కేటీఆర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. రేవంత్‌రెడ్డి నిరంకుశ, ఫాసిస్ట్ మనస్తత్వం ఇప్పు డు దేశం మొత్తానికి అర్థమైందని ఎద్దేవా చేశారు. సీఎం వైఖరిని నిలదీస్తూ, కోట్ల మందిని ఊచకోత కోసిన క్రూరుడు, నరరూప రాక్షసుడైన హిట్లర్ నీకు రోల్ మోడలా అంటూ కేటీఆర్ ప్రశ్నించారు. మొత్తం మానవజాతి చరిత్రలోనే అతిపెద్ద నరమేధం సృష్టించిన 'హిట్లర్ నీకు ఆదర్శం' అని చెప్ప డానికి సిగ్గనిపిస్తలేదా అని దుయ్యబట్టారు. 'మొన్న ప్రజా పాలన అన్నవు. నిన్న ఇందిరమ్మ పాలన అన్న వు. నేడు నేరుగా హిట్లర్ పాలన అని ఒప్పుకున్నావు' అని రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. 'రెండున్నరేళ్ల నీ రాక్షస పాలన ఆనవాళ్లు నిజంగానే హిట్ల ర్ ఆరాచకాన్నే తలపించాయి. ఇవి యుద్ధం మిగిల్చే విషాదాల్నే మించిపోయాయి' అని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. హైడ్రా నుంచి మూసీ వరకు, లగచర్ల నుంచి వెలుగుమట్ల వరకు పేదలపై విరుచుకుపడిన 'నీ బుల్డోజర్లు నయా నాజీ పాలనకు నిజమైన సా క్ష్యాలు' అని కేటీఆర్ అభివర్ణించారు. పదేళ్లు సంతోషంగా ఉన్న తెలంగాణను సంక్షోభాల పాతాళంలోకి నెట్టిన నాడే 'నీ నియంత పోకడలు బయటపడ్డాయి' అని మండిపడ్డారు. 'విధ్వంసమే నీ విధానమని, వి కాసం అంటే నీకు తెలియదని, ఇంత నిర్లజ్జగా ఒప్పుకున్న నువ్వు ఒక రాష్ట్రానికి సీఎంగా ఉండటం రా జ్యాంగ వ్యవస్థకే అత్యంత ప్రమాదకరం' అని హెచ్చరించారు. ప్రజాస్వామ్య దేశంలో ఒక నియంతను నిలువెత్తు కీర్తించే నీ దుర్మార్గమైన మనస్తత్వం స్వతం త్ర భారతావనిలోనే ఓ చీకటి అధ్యాయమన్నారు.

### హైడ్రా.. ఓ హంతక ముఠా..

ఈ వీరోచిత పోరాటాల పురిటిగడ్డ అయిన తెలంగాణలో ఎందరో నియంతలకు నూకలు చెల్లాయని, రాష్ట్ర గ్రామగ్రామాన లేచిన ఉక్కుపిడికిళ్లు వారిని పొలిమేరల దాకా తరిమికొట్టాయని కేటీఆర్ గుర్తుచేశారు. తలకెక్కిన అధికారంతో విర్రవీగిన హిట్లర్‌కు ఆనాడు ఏ గతి పట్టిందో, నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల చేతిలో రేవంత్‌రెడ్డి పాలనకు అదే గతి పట్ట డం ఖాయమని స్పష్టం చేశారు. 'మీకు స్ఫూర్తి హిట ర్.. ముమ్మాటికీ నిజమే'నని, రేవంత్‌రెడ్డి ఏర్పాటు చేసిన 'హైడ్రా' ఒక అస్సాసినేషన్ ఏజెన్సీ (హంతక ముఠా) లాంటిదన్నారు.

నియంతలను పూజిస్తూ, పే దల ఇళ్ల కూల్చివేతలను గొప్పగా చెప్పుకుంటూ ము రిసిపోతున్న రేవంత్‌రెడ్డి ఫాసిస్ట్ ఆలోచ నలను స్వ యంగా దేశం మొత్తానికి స్పష్టం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ హింసాత్మక, కూల్చివేతల ధోరణిని తప్పుబడుతూ, బీఆర్ఎస్ పార్టీ ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి ఉందని కేటీఆర్ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి మార్కు హిట్లర్ తరహా తెలివితేటలు తమకు లేవని, ఆయన లాంటి హిట్లర్ ఆలోచనలు చేసేంత తెలివైనవాళ్లం తాము కాదన్నారు. అందుకే, తమ పదేళ్ల పరిపాలనను డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగ స్ఫూర్తితో, మహాత్మా గాంధీ చూపిన అహింసా మా ర్గంలో, తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రొఫెసర్ జయశంకర్ సార్ కన్న కలల ఆశయాల ప్రాతి పదికన నడి పించామని గర్వంగా ప్రకటించారు. ప్రజాస్వామ్య దేశంలో ఒక సీఎం స్థానంలో ఉండి, ప్రపంచంలోనే అత్యంత క్రూరుడైన నియంత హిట్లర్‌ను ఆదర్శంగా తీసుకుంటున్నానని ప్రకటించడాన్ని కాంగ్రెస్ హైకమాండ్ సమర్థిస్తుందా అని కేటీఆర్ ప్రశ్నించారు. పేదలు, మధ్యతరగతి ప్రజల ఇళ్లను కూల్చడమే ధ్యే యంగా పెట్టుకున్న రేవంత్‌రెడ్డి నియంతృత్వ పోకడలపై తెలంగాణ సమాజం తిరగబడే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు. హిట్లర్ వారసుడి చేతిలో చిక్కిన తెలంగాణను కాపాడుకునేందుకు ఈ గులాబీ జెండా నేతృత్వంలోనే మరో విముక్తి పోరాటం సాగడం తథ్యమని 'హిట్లర్ హటావో.. తెలంగాణ బచావో' పోరాటం తప్పదని స్పష్టం చేశారు.

# రేవంత్.. గురువుకు తొత్తు

(మొదటి పేజీ తరువాయి)



హరీష్‌రావు మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నపుడే కృష్ణా నీళ్ల విషయంలో ద్రోహం చేశారని, ఇప్పుడు గోదావరి జలాల విషయంలో అదే చేస్తున్నారని మండిపడ్డారు. గోదావరి బనకచర్లపై బీఆర్ఎస్ ఎంతో పోరాటం చేసిందన్నారు. బనకచర్ల, నల్లమల సాగర్ ఫెయిల్ కావడంతో, ఇప్పుడు గోదావరి–కావేరి నదీ అనుసంధానం ప్రాజెక్టు పేరుతో ముందుకు వచ్చారని విమర్శించారు. గోదావరిలో మాకు కేటాయించిన 968 టిఎంసీల నీటికి సంబంధించి ప్రాజెక్టుల క్లియరెన్స్ పూర్తయిన తర్వాతనే నదుల అనుసంధానం గురించి మాట్లాడాలని గతంలోనే ట్రిబ్యునల్‌కు సూచించినట్టు చెప్పారు. నదుల అనసంధానంలో 50శాతం నీళ్లు తెలంగాణకు ఇవ్వాలని, ఇంటర్ లింకింగ్ తెలంగాణలోని ఇచ్చంపల్లి లేదా సమక్క సాగర్ నుంచి నాగార్జున సాగర్ కు కలుపాలని పోరాటం చేశామని గుర్తు చేశారు. ఇంటర్ లింకింగ్‌ను తెలంగాణ నుంచి తీసుకుపోకుండా పోలవరం నుంచి నల్లమలసాగర్, గ్రాండ్ ఆనకట్టకు కలుపాలని చూస్తున్నారని, అంటే నదుల అనుసంధానంలో తెలంగాణకు ఎలాంటి భాగం లేదు, లాభం లేదని హరీశ్ స్పష్టం చేశారు. సమ్మక్క సాగర్ లేదా ఇచ్చంపల్లి నుంచి నాగార్జునసాగర్ ఆ తర్వాత సోమశిల అక్కడి నుంచి కావేరీ అనుసంధానమనేది ఆనాడు ఉన్న ప్లాన్ అని, ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర భూభాగమే అంటకుండా కావేరికి నీళ్లు తీసుకుపోయేలా ఏపీ కుట్ర చేస్తున్నదని మండిపడ్డారు. 2018లో ఎన్‌డబ్ల్యూడీఏ సమావేశంలో ఇచ్చంపల్లి నుంచి లింక్ చేయాలనే ప్రతిపాదనకు నాటి కర్ణాటక ఇరిగేషన్ మంత్రి డీకే శివకుమార్, ఏపీ ఇరిగేషన్ మంత్రి దేవినేని ఉమా ఒప్పుకున్నారని గుర్తుచేశారు. ప్రస్తుత ప్రభుత్వం తెలంగాణకు ఎలాంటి ప్రయోజనం లేని కావేరి అనుసంధానానికి ఎలా సపోర్టు చేసేలా మాట్లాడుతున్నదని ప్రశ్నించారు. బనకచర్లకు మీరు అనుమతి ఇస్తే, తెలంగాణలోని పాలమూరుకు ఎన్‌ఓసీ ఇవ్వాలని రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్నారని, దీని వల్ల పాలమూరు జిల్లాకు నష్టం, గోదావరికి నష్టం జరుగుతుందన్నారు.

### చంద్రబాబు కళ్లలో ఆనందం చూడాలన్నదే రేవంత్ లక్ష్యం

కేసీఆర్ పదేళ్ల పాటు 968 టీఎంసీల తెలంగాణ హక్కులు కాపాడారని హరీశ్‌రావు గుర్తు చేశారు. ఈ చేతగాని సర్కార్ వల్ల సమ్మక్క సాగర్, 20 టీఎంసీల వార్ధా, 40 టీఎంసీల ఎల్లంపల్లి, 9 టీఎంసీల ఆదిలాబాద్ మైనర్ ఇరిగేషన్, లోయర్ పెన్ గంగా 5 టీఎంసీల అనుమతులు పెండింగ్‌లో ఉన్నాయని, ఒక్కసారి పోలవరం కావేరి లింకు అయిన తర్వాత ఈ ప్రాజెక్టులకు అనుమతి ఇస్తారా? అని ప్రశ్నించారు. ఈ తుగ్లక్ ప్రభుత్వం, అవగాహన లేని సర్కార్ వల్ల మనకు గోదావరిలో 211 టీఎంసీల నష్టం వాటిల్లుతుందన్నారు. చంద్రబాబు కళ్లలో ఆనందం చూడాలన్నదే రేవంత్ లక్ష్యమని, తెలంగాణకు ఏమైనా పర్వాలేదు అనే దిశగా పని చేస్తున్నారని మండిపడ్డారు. పెద్దన్న పాత్ర పోషించాల్సిన బీజేపీ తెలంగాణ ప్రయోజనాల గురించి ఎందుకు ఆలోచించడం లేదన్నారు. పోలవరం–కావేరీ లింకును వ్యతిరేకిస్తూ ఢిల్లీలో ధర్నాలు చేయాలి, అఖిలపక్షానికి మేం సిద్ధమని తెలిపారు. అసెంబ్లీ పెట్టి తీర్మానం చేయాలని, మీ మోసాన్ని చూస్తూ ఊరుకోబోమని, అవసరమైతే ప్రజా పోరాటానికి బీఆర్ఎస్ సిద్ధం అవుతుందని ర్ష?రష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# నన్ను ఆపేటోడే పుట్టలేదు

(మొదటి పేజీ తరువాయి)



కోనలు దాటుతున్నాయని, ఇచ్చిన హామీలు సెక్రటేరియట్ దాటడం లేదని ఎద్దేవా చేశారు. రేవంత్‌కు ఎంతోకాలం లేదని, ఇంకో రెండున్నర ఏళ్లు మాత్ర మే ఉందన్నారు. రాహుల్‌గాంధీ ఈ జన్మలో ప్రధాని కాలేడని, కావాలంటే తన వ్యాఖ్యలను రాసి పెట్టుకోవాలని కిషన్‌రెడ్డికి సవాల్ విసిరారు. బీజేపీ కార్యకర్తలు సైతం ఎవరికి భయపడరని, తలవంచ రని స్పష్టం చేశారు. ఈనెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ పశ్చిమ బంగాల్‌లో ఉంటారని తెలిపారు. 20 తేదీన ఉదయం 5 గంటలకు హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ఒక్క రోజు కౌంట్‌డౌన్ పేరుతో యోగా కార్యక్రమం నిర్వహిస్తామని, పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. సమావేశంలో పార్టీ ఇంచార్జ్ అభయ్ పాటిల్, ఎం పీలు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, నగేష్, డీకే అరుణ, బీజేపీ ఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై చర్చించారు. 'విద్యార్థి భరోసా' పేరుతో రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని నిర్ణయించారు.



# అగ్నివీర్ అభ్యర్థులకు ఘన సన్మానం

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) జూన్ 7.**

జగిత్యాల ఎస్ కే ఎన్ ఆర్ డిగ్రీ కళాశాల మైదానంలో 400మీటర్ల రన్నింగ్ ట్రాక్ ఏర్పాటు చేయడం వలన అగ్ని వీర్ నియామకం లో ఎన్నికైన 12 మంది యువకులను సన్మానించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ... జగిత్యాల ఎస్ కె ఎన్ ఆర్ డిగ్రీ కళాశాల మైదానంలో యజ్ఞ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఇటీవల కేంద్ర ప్రభుత్వ అగ్ని వీర్ నియామక పరీక్షలలో 12 మంది యజ్ఞ డిఫెన్స్ అకాడమీలో శిక్షణ పొంది ఎంపిక కాగా ఈరోజు ఎంపికైన 12 మంది యువకులను సన్మానించి అభినందనలు తెలియజేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. ఎంపికైన యువకులు మాట్లాడుతూ ఎస్ కే ఎన్ ఆర్ డిగ్రీ కళాశాల మైదానంలో నిరుద్యోగ యువత కోసం 400 మీటర్ల రన్నింగ్ ట్రాక్ ఏర్పాటుకు కృషిచేసిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కృషి తోనే అగ్నివీర్ లో ఉద్యోగాలు పొందడం సాధ్యమైందని ఎమ్మెల్యే కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ కటిపల్లి గంగారెడ్డి కౌన్సిలర్లు ఏనుగుల లావణ్య రాజు, దయల చంద్రకళ శంకర్, కూతురు శేఖర్ ,బండ శంకర్, సమిండ్ల శ్రీనివాస్,మాజీ కౌన్సిలర్లు తోట మల్లికార్జున్ ,కుసరి అనిల్ ,అకాడమీ నిర్వాహకులు శ్రీకాంత్ రెడ్డి,ఎజూశీ రవిబాబు, సీనియర్ నాయకులు బాలముకుందం, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గుండా సురేష్ ,ప్రధాన కార్యదర్శి సాగి శ్రీధర్ రావు, గౌరవాధ్యక్షులు మూలాసపు రాజన్న,మాజీ సర్పంచ్ రమణ రావు, పురుషోత్తం రెడ్డి, మేనేని శ్రీధర్ రావు ,లక్ష్మారెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలే మహారాణులు

**( గుండేటిరాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) జూన్ 7.**

సారంగాపూర్ మండలంలోని పోచంపేట, లక్ష్మీదేవిపల్లి గ్రామాల్లో ఆదివారం మహిళా సమాఖ్య భవనాల నిర్మాణానికి జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ శంకుస్థాపన చేశారు. ఒక్కో గ్రామంలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న మహిళా సమాఖ్య భవనాలకు భూమి పూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల సాధికారత, స్వయం సహాయక సంఘాల బలోపేతానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

**కాంగ్రెస్ ప్రభుత్వంలో**

మహిళలే మహారాణులు అని మహిళా సమాఖ్య భవనాలు మహిళల సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలు, సామాజిక కార్యకలాపాలకు కేంద్రాలుగా ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు శేఖర్, జగదీష్, ఉప సర్పంచులు ఉపేందర్, సుజాత, నరేష్, ప్రభాకర్, ఎంపీఓ సలీం, ఆత్మ చైర్మన్ కాటిపెల్లి గంగారెడ్డి, ప్యాక్స్ చైర్మన్లు మల్లారెడ్డి, నరసింహారెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు సొల్లు సురేందర్, సర్పంచులు బాస మహేష్, రమేష్, రాధా రాజు, శంకర్ రెడ్డి, భాస్కర్, శేఖర్, గంగారెడ్డి, శ్రీనివాస్, మండల నాయకులు కోల శ్రీనివాస్, రాజేందర్ రెడ్డి, శేఖర్ గౌడ్, మర్రిపెల్లి రాజేశం, లక్ష్మీరాజం, రాజన్న, మల్లేష్, తోట లక్ష్మణ్, నరేష్, రామన్న, మల్లేష్, రమేష్, శంకర్, కొమురయ్యతో పాటు మహిళలు, రైతులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుల జీతాలు పెంచండి-టియుసిఐ

- 9 సంవత్సరాల నుండి జీతాలు పెరగడం లేదు
- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల శ్రమ దోపిడి
- షేక్ యాకుబ్ షావలి రాష్ట్ర అధ్యక్షులు టి.యు.సి.ఐ

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు టేకులపల్లి) జూన్ 07**

టేకులపల్లి :సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుల శ్రమ దోపిడీ చేస్తున్న కేంద్రా రాష్ట్ర ప్రభుత్వాలు, శ్రమ దోపిడికి వ్యతిరేకంగా కార్మిక సంఘాలు ఐక్యంగా పోరాడేందుకు ముందుకు రావలనీ ప్రగతిల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్, (టియుసీఐ) రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకుబ్ షావలి పిలుపు నిచ్చారు టేకులపల్లి సింగరేణి హైటెక్ కాలనీలో కాంట్రాక్టు కార్మికుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకుబ్ షావలి టేకులపల్లి ఏరియా కార్యదర్శి. జరుపుల సుందర్ పాల్గొని మాట్లాడుతూ, సింగరేణి కాంట్రాక్టు కార్మికుల జీతాలు 2017 లో జీతాలు పెరిగాయన్నారు, 9 సంవత్సరాలు కావస్తున్న కేంద్ర ప్రభుత్వం వేతన జీవోలు సవరణ చేయడం లేదని అన్నారు. ఈకార్మికుల జీతాలు పెంచకపోవడం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల శ్రమ దోపిడికి నిదర్శనం అన్నారు.సింగరేణి లాభాలలో రాష్ట్ర ప్రభుత్వం 51 శాతం కేంద్ర ప్రభుత్వం 49 శాతం వాటాలేసి పంచుకుంటున్నారనివారు అన్నారు.ఈ లాభాలకు కారకులైన కాంట్రాక్టు కార్మికుల ఎడల ఎంత నిర్లక్ష్యం ఉందో అర్థమవుతా ఉందని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మొన్న పెంచిన జీతాలు అస్పష్టంగా ఉన్నాయని వారన్నారు. వెంటనే పున పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామపంచాయతీ కార్మికులకు కేంద్రం 8,500 ఇస్తుండగా రాష్ట్ర ప్రభుత్వం వేయి రూపాయలు కల్పిస్తుందన్నారు. సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుల జీతాలలో రాష్ట్ర ప్రభుత్వం పెంచి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శివయ్య రామారావు ప్రసాద్, బాల సూర్య దేవాబాలు రాజేష్ ఎర్రమ్మ నాగమణి చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి లాడ్జీల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన డీసీపీ భాస్కర్





- నాకాబందీ, వాహనాల తనిఖీలు,డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షల నిర్వహణ
- లాడ్జీల్లో బస చేసే వారి పూర్తి వివరాలు నమోదు చేయాలని యాజమాన్యాలకు ఆదేశాలు

**(వి వెంకటేష్ ప్రజా తీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) జూన్ 7**

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ఆదేశాల మేరకు మంచిర్యాల లో శనివారం అర్ధరాత్రి ఆకస్మిక నాకాబందీ, వాహనాల తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ స్వయంగా పాల్గొని క్షేత్రస్థాయిలో తనిఖీలను పర్యవేక్షించారు. మంచిర్యాల పట్టణంలోని ఐబీ చౌరస్తా,లక్ష్మి థియేటర్ ప్రాంతాల్లో ఏసీపీలు, సీఐలు,ఎస్ఐలు, పోలీసు సిబ్బందితో కలిసి నాకాబందీ నిర్వహించి వాహనాలను తనిఖీ చేశారు.ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకోవడంతో,పాటు, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని గుర్తించేందుకు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు,నిర్వహించారు. అనంతరం పట్టణంలోని పలు లాడ్జీల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన డీసీపీ భాస్కర్,లాడ్జీల రికార్డులను పరిశీలించారు. గదుల్లో బస చేస్తున్న వారి వివరాలను సేకరించి ధృవీకరించారు. ఈ సందర్భంగా లాడ్జీల యాజమాన్యాలు, నిర్వాహకులకు పలు సూచనలు,ఆదేశాలు జారీ చేశారు.లాడ్జీలకు వచ్చే ప్రతి వ్యక్తి ఆధార్ కార్డు,ఫోన్ నంబర్ తదితర వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని,వారి గుర్తింపు పత్రాలను ధృవీకరించాలని సూచించారు.అలాగే లాడ్జీల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి,అవి నిరంతరం పనిచేసేలా చూడాలని ఆదేశించారు.ఇతర రాష్ట్రాలు,జిల్లాలు లేదా ప్రాంతాల నుంచి వచ్చిన వ్యక్తుల వివరాలను ప్రత్యేకంగా నమోదు చేయాలని,వారి కదలికలు అనుమానాస్పదంగా అనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ప్రజల భద్రత,నేరాల నియంత్రణ, అనుమానాస్పద వ్యక్తుల గుర్తింపే లక్ష్యంగా ఇటువంటి ఆకస్మిక తనిఖీలు కొనసాగుతాయని డీసీపీ తెలిపారు.డీసీపీ వెంట మంచిర్యాల టౌన్ ఇన్‌స్పెక్టర్ ప్రమోద్‌రావు,ఎస్ఐ ఆది మధుసూదన్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# సైనిక కళాశాలలో డిగ్రీ ప్రవేశాలు

**ఖానాపూర్, జూన్ 07 (ప్రజా తీర్పు ప్రతినిధి)**



వరంగల్ జిల్లా ఖానాపూర్ మండలం, అశోక్ నగర్ లోని సైనిక కళాశాలలో బీఎస్సీ ( ఎంపీసీ) మరియు బి ఏ (హెచ్ఈపి ) లలో ఫేస్ -2 అడ్మిషన్స్ కొరకు ఆసక్తిగల గిరిజన విద్యార్థులు, తెలంగాణ రాష్ట్రంలోని ఏ జిల్లా నుంచి అయినా, ఏ యాజమాన్యంలోని కళాశాల నుంచి అయినా 2026 మార్చ్ లో ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన వారు నేరుగా సంబంధిత ఒరిజినల్ సర్టిఫికెట్లైన మార్క్స్ మెమో, టిసి, స్టడీ సర్టిఫికెట్ ,కులం,ఆదాయం, ఆధార్ కార్డు, పాస్పోర్ట్ ఫోటో లతో దోస్త్ రిజిస్ట్రేషన్ చేసుకుని ఈ నెల 11వ తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు అశోక్ నగర్ లోని సైనిక కళాశాలలో రిపోర్ట్ చేయాలని ,రిపోర్ట్ చేసిన అభ్యర్థులకు 12వ తేదీ ఉదయం ఆర్మీ సంబంధిత ఈవెంట్స్ నిర్వహించి అదే రోజు మెరిట్ ప్రకారంగా అడ్మిషన్స్ ఇవ్వబడతాయని వరంగల్ మరియు కరీంనగర్ జిల్లాల రీజినల్ కోఆర్డినేటర్ డిఎస్ వెంకన్న ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆసక్తి గల విద్యార్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని మరింత సమాచారం కోసం 9014559873 , 9963584516 మరియు 9398068250 నంబర్స్ ను సంప్రదించాలని తెలిపారు.

# కోహెడలో బీరప్ప- కామరాతి కళ్యాణోత్సవానికి భారీ ఏర్పాట్లు

## పరిశీలించిన కుర్మ సంఘం మండల ప్రతినిధులు

**కోహెడ, జూన్ 07 (ప్రజాతీర్పు)**



సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలో సోమవారం జరిగే కుర్మకుల ఆరాధ్య దైవం శ్రీ బీరప్ప - కామరాతి కళ్యాణ మహోత్సవానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్టు కుర్మ సంఘం మండల అధ్యక్షులు చుక్క అశోక్ తెలిపారు. ఎనభై మూడు లక్షల వ్యయంతో నూతనంగా ఆలయం నిర్మించి, ప్రస్తుత తరానికి తమ మూలలను పరిచయం చేయడంలో ఈ మహోత్సవం ప్రధాన పాత్ర పోషిస్తుందని అశోక్ పేర్కొన్నారు. ఆలయ ఆవరణలో అందమైన పెద్దపట్నం వేసి, కుర్మ కుల సంప్రదాయం ప్రకారం ఈ కళ్యాణాన్ని జరిపిస్తామని అన్నారు. 12న, గ్యారడి వేశం రతి పోయటశీతో ఉత్సవాలు ముగుస్తాయని, ప్రతి ఇంటి నుండి మహిళాలు డప్పు వాయుధ్యాలు శివసత్తుల పూనకాలు, ఒగ్గుడోలు కళాకారుల నృత్యాల నడుమ ఊరేగింపుగా ఆలయానికి వెళ్లి అమ్మవారికీ నైవేద్యం సమర్పించనున్నట్లు కుర్మ సంఘం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుర్మ సంఘం సీనియర్ ప్రతినిధులు ముత్త కనుకయ్య, శేఖర్ బిఆరెస్ నాయకులు పిడిశెట్టి రాజు పాల్గొన్నారు.





# కుటుంబ ప్రయోజనం ఇక సులభం

- ఎన్ ఎఫ్ బీ ఎస్ అమలు బాధ్యతలు
- కుటుంబ పెద్ద చనిపోతే రూ,20 వేల రూపాయల సహాయం
- అర్హులు సద్వినియోగం చేసుకోవాలి

**(కపిల్ వాగ్మారే సిఆర్ కే,ప్రజా తీర్పు భైంసా) జూన్ 07**

పేద కుటుంబాల్లో సంపాదించే వ్యక్తి మరణిస్తే బాధిత కుటుంబ సభ్యులకు అండగా నిలిచేందుకు కేంద్రం జాతీయ కుటుంబ ప్రయోజన పథకం అమలు చేస్తోంది. ఈ పథకం ద్వారా ఆర్థిక సాయం అందిస్తుంది. గతంలో దరఖాస్తులను తాసిల్దార్లు విచారణ చేసి నివేదికలను కలెక్టర్లకు పంపితే నిధులు మంజూరు చేసేవారు. ఈ ప్రక్రియలో జాప్యం జరుగుతుండడంతో ప్రస్తుతం లబ్ది పొందే విధానంలో మార్పులు చేర్పులు చేస్తూ కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. గ్రామీణ ప్రాంతాల్లో ఎంపీడీవోలు, పుర, నగరపాలికల్లో కమిషనర్లకు అర్హులను గుర్తించే అధికారాన్ని అప్పగించారు. ఇందుకు నిర్దిష్ట గడువు కూడా విధించడంతో దరఖాస్తులు త్వరగా పరిష్కారమయ్యే అవకాశాలు ఉన్నాయి.

**పది రోజుల్లో పరిశీలన ..**

బాధిత కుటుంబ సభ్యులు అన్ని ధ్రువపత్రాలు జతచేసి ఎంపీడీవో, పుర, నగరపాలక సంస్థ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలి. తర్వాత పది రోజుల్లో అధికారులు విచారణ పూర్తి చేసి ఉన్నత అధికారులకు నివేదికను సమర్పించాలి. గతంలో రెవెన్యూ శాఖ పరిధిలో ఉండడంతో క్షేత్రస్థాయి విచారణలో జాప్యన్ జరిగేది. సమస్యను గుర్తించిన ప్రభుత్వం తాజా మార్పునకు నిర్ణయించడంతో వేగంగా నిధులు మంజూరు అయ్యే అవకాశం ఉంది.

**అర్హతలు.. ప్రయోజనం..**

కుటుంబాన్ని పోషించే 18 నుంచి 60 ఏళ్లలోపు వ్యక్తి ఆకస్మికంగా మరణిస్తే వారు గ్రామాల్లో అయితే పంచాయతీ కార్యాలయాలు, పట్టణాల్లో పురపాలికల్లో, దరఖాస్తు చేసుకోవాలి. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి మంజూరుకు సిఫార్సు చేస్తే ఎవరి ప్రమేయం లేకుండా నిధులు నేరుగా బాధితుల బ్యాంకు ఖాతాలో జమవుతాయి. 2017, ఎప్పుడు 13 తర్వాత మరణించిన వారి కుటుంబ సభ్యులు దీనికి దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది అర్హత పొందిన కుటుంబాలకు ప్రభుత్వం రూ.20 నగదు సాయం అందిస్తుంది. జత చేయాల్సిన పత్రాలు.. ఆహార భద్రత కార్డు మృతుడి ఆధార్ కార్డు మరణ ధ్రువీకరణ పత్రం మృతుడి వయసు నిర్ధారణ పత్రం ఆదాయ ధ్రువీకరణ పత్రం.

# సిపిఐ .ఎంఎల్ .మాస్ లైన్ ప్రజాపంథాలో భారీ చేరికలు

- పార్టీ కండువాలు కప్పి సాధారణంగా ఆహ్వానించిన గుమ్మడి

**(పొనకంటి. ఉపేందర్ రావు ప్రజాతీర్పు ఇల్లందు) జూన్ 07**




భద్రాది.కొత్తగూడెంజిల్లా: ఇల్లందు మండలం .బోయి తండా గ్రామపంచాయతీ.పరిధిలోగల సర్వే తండాగ్రామం నుంచి సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంద పార్టీలో భారీగా చేరికలు. ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గుమ్మడి. నరసన్న ప్రజా పంథా రాష్ట్ర నాయకులు నాయని రాజన్నఇల్లందు డివిజన్ కార్యదర్శి ఈసం శంకర్ఇల్లందు మండల కార్యదర్శి. పూనం కుమార్ జిల్లా నాయకులు యాకూబ్ షావలిఅన్న . డివిజన్నాయకులుకొమరం శాంతారావు. కొమరారం సర్పంచ్ అజ్మీర బిచ్చన్నఆ ప్రాంత ఆర్గనైజర్ బుర్ర రాఘవులు మాణిక్యారం ప్రాంతీయ కమిటీ కార్యదర్శి బండారి సత్యంబోయ తండా పంచాయతీ ఐదవ వార్డ్ మెంబర్ .ఇస్లావత్ కోటేష్ .పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు .ఎదలపల్లి సావిత్రి.అక్క ల ఆధ్వర్యంలో 40 కుటుంబాలకు ప్రజాపంథా కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుండాల మండల కార్యదర్శి కొమరం శాంతయ్య డివిజన్ నాయకులు యాకుబ్ షావలి మహిళా సంఘ జిల్లా నాయకురాలు కోరం మూతక్క మండల నాయకులు తెలుగు శాంతారావు వాంకుడోత్ శంకర్ దారావత్ దేవా తనకం సత్యం గూగులొత్ బద్రు హరిలాల్ తదితరులు పాల్గొన్నారు ప్రజాపంథా పార్టీలో జాయిన్ అయిన.గంగావతి పీక్నా, భూక్య అరుణ్, గంగావత్ అరుణ్, గంగావత్ హచ్చ, గుగులోతు తిరుపతి, గంగావత్ కస్నా , గంగావత్ సుమన్, గంగావత్ పడతి, బానోత్ సేవ, బానోత్ దేశ్క, బానోత్ లక్య, బానోత్ వస్య, గంగావత్ మంగీలాల్, సపావట్ కిషన్, వాంకుడోత్ ధర్మ, గంగావత్ నిరజ్, బానోత్ వెంకన్న, అజ్మీర చంద్రు, బానోతు పత్త, గంగావత్ చిన్న, గంగావత్ హీరోచంద్, మాలోత్ హౌసింగ్, ఇస్లావత్ సుధాకర్బానోతు విజయ, భూక్య అనూష ,భానోత్ శారద , భూక్య వాలి, మాలోత్ మంగి గంగావత్ సావిత్రి గంగావత్ గోరి, గంగావత్ గంగ, గంగావత్ కాంతి, బానోత్ సోమ్లి, బానోత్ హంప్లి, ముఖ్య మంగ్లీ , గంగావత్ సుమన్, బానోత్ కిషన్, బద్రు, లస్కర్, తదితరులు పాల్గొన్నారు

# ఏడాదిలోపు సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తాం

గొల్లపెల్లి మండలంలో మంత్రి సుడిగాలి పర్యటన..

**(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) జూన్07**

ధర్మపురి నియోజకవర్గంలోని ప్రతి ఎకరానికి సాగునీటిని అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఏడాదిలోపు నియోజకవర్గంలోని పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి ప్రతి ఎకరానికి సాగు నీరు అందించడమే ప్రధాన లక్ష్యమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ఆదివారం జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలంలో మంత్రి సుడిగాలి పర్యటన చేసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడంతో పాటు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు, కళ్యాణ లక్ష్మి చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. గొల్లపెల్లి మండలంలోని చిల్వకోడూరు గ్రామంలో రూ. 7.65 లక్షలతో పెద్ద చెరువు తూము మరమ్మత్తు పనులకు మంత్రి అడ్లూరి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ నియోజకవర్గంలో గత ప్రభుత్వ పాలనలో అనేక సాగు నీటి ప్రాజెక్టు పెండింగ్ లో ఉన్నాయని వాటిని పూర్తి చేయకపోవడంతో రైతులు సాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని మంత్రి అన్నారు. నియోజకవర్గంలోని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి రూ. 1,000 కోట్లు అవసరమని, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికి అంగీకరించినట్లు మంత్రి అడ్లూరి తెలిపారు. నియోజకవర్గంలోని పత్తిపాక



రిజర్వాయర్, అక్కపల్లి లిఫ్ట్, మేడారం రిజర్వాయర్ నుండి కొత్తపల్లి వరకు కాలువ పనులతో పాటు మిగిలిన పెండింగ్ ప్రాజెక్టులు ఏడాదిలో పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు.

**ముఖ్యమంత్రి సహాయ నిధి, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ..**

గొల్లపెల్లి మండలంలోని పలువురు లబ్ధిదారులకు మంత్రి లక్ష్మణ్ కుమార్ కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులతో పాటు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మండల పరిషత్ కార్యాలయంలో అందజేశారు. మండలంలోని 17 మందికి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేయగా 72 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ. 26 లక్షల 12 వేల విలువైన చెక్కులను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ముఖ్యమంత్రి సహాయ నిధి కొరకు ధర్మపురిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నేరుగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

**పోచమ్మ బోనాల్లో పాల్గొన్న మంత్రి..**

గొల్లపెల్లి మండల కేంద్రంలో నిర్వహించిన పోచమ్మ బోనాల కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బైండ్ల పూజారులు మంత్రి గారికి ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధర్మపురి నియోజకవర్గ ప్రజలను ఎల్లవేళలా పోచమ్మ తల్లి చల్లగా చూడాలని ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాపల్లి గంగన్న, మార్కెట్ కమిటీ చైర్మన్ బీమా సంతోష్ తో పాటు నాయకులు నిశాంత్ రెడ్డి, సర్పంచుల పోరం అధ్యక్షులు దాసరి తిరుపతి గౌడ్ తో పాటు మండలంలోని కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్. సి. పేట గ్రామ పంచాయతీలో పర్యటించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు.కోరం సురేందర్

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు టేకులపల్లి )జూన్ 07**

టేకులపల్లి :కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్ ఆర్. సి పేట గ్రామ పంచాయతీలో పర్యటించి గ్రామ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా గ్రామస్థులతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని పలు వీధుల్లో సీసీ రోడ్లు, స్లాబ్ కల్వర్టులు, డ్రైనేజీ వ్యవస్థ వాటర్ వంటి మౌలిక సదుపాయాల అవసరాలను ప్రజలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు.గ్రామ ప్రజల సమస్యలను ఎమ్మెల్యే కోరం కనకయ్యదృష్టికి తీసుకెళ్లి, సంబంధిత అధికారులతో చర్చించి త్వరితగతిన పరిష్కారానికి కృషి చేస్తామని కోరం సురేందర్ హామీ ఇచ్చారుఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఖాదర్ బాబు స్థానిక సర్పంచ్ నాయకులు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం కార్యక్రమానికి హాజరైన టీపీసీసీ సభ్యులు రంజిత్ రెడ్డి చైర్మన్ హరీష్ రెడ్డి సర్పంచ్ హరిప్రసాద్

**నర్సంపేట, జూన్ 7 (ప్రజా తీర్పు)**

నెక్కొండ పట్టణ వాస్తవ్యులు మల్లెపాక రజితఎ/శ్రీ సంపత్ నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం కార్యక్రమానికి హాజరై రిబ్బన్ కట్ చేసి దంపతులకు శుభాకాంక్షలు తెలియచేసిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్ ఉపసర్పంచ్ సింగం శ్రావణి రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి జిల్లా కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు మండల వర్కింగ్ ప్రెసిడెంట్స్ మాదటి శ్రీనివాస్ కొనిజెటి బిక్షపతి చల్లా శ్రీపాల్ రెడ్డి నర్సంపేట కోర్టు ఏ జి పి బండి శివ కుమార్ కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘునాద్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్ రిటర్డ్ కరెంట్ ఏ ఈ చల్లా రగోత్తం రెడ్డి మైనారిటీ నాయకులు షైక్ షబ్బీర్ మహ్మద్ అన్వర్ సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతి రెడ్డి వార్డ్ సభ్యులు మహ్మద్ అమీర్ మౌటం మౌనిక బానోత్ రవికుమార్ పాల్గొన్నారు



## బదిలీ పై వెళ్లిన ఆత్మకూర్ గ్రామ కార్యదర్శికి సన్మానం

**(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) జూన్ 07**

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం ఆత్మకూర్ గ్రామ కార్యదర్శిగా గత 7 సంవత్సరాలుగా విధులు నిర్వహించి ఇటీవల బదిలీ పై పెగడపల్లి మండలం వెళ్లిన కార్యదర్శి శ్రీవాణిని గ్రామ సర్పంచ్ రాజం పోచవ్వ.తిరుపతి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, బుచ్చవ్వ .లింగయ్య. వార్డు సభ్యులు, మానాల. ప్రసాద్ ఇంజపూరి మహేష్ వరద సుసిత.మహేష్.ఫీల్డ్.అసిస్టెంట్, శ్రీను.మేట్స్ , అంగన్వాడీ, సుశీల ఆశ సుధా. జమున , గ్రామ కారోబర్,గ్రామ సిబ్బంది గ్రామ ప్రజలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజం పోషవ్వ. తిరుపతి.మాట్లాడుతూ 7 సంవత్సరాలుగా గ్రామనికి ఎన్నో సేవలు అందించి బదిలీ పై వెళ్లడం బాధాకరమని ఆమె గ్రామనికి చేసిన సేవలు కరోనా వ్యాప్తి చెందకుండా గ్రామంలో తీసుకున్న చర్యలు ఉపాధి హామీ పథకంలో అందరికి పని కల్పించి ఆత్మకూర్ గ్రామాన్ని మండలంలోనే ప్రథమ స్థానంలో నిలిపిన విధానం ఎప్పటికి గుర్తుండి పోతాయని ప్రసంశించారు.కార్యదర్శి శ్రీవాణి మాట్లాడుతూ ఆత్మకూరు గ్రామన్ని విడడం బాధా కలిగించినప్పటికి ఉద్యోగ జీవితంలో బదిలీలు సహజమని ఇన్ని రోజులుగా విధి నిర్వహనలో సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేసారు.

## గోశాలకు ఎద్దు బహుకరణ

**(కపిల్ వాగ్మారే సిఆర్ కే, ప్రజా తీర్పు భైంసా) జూన్ 07**



తమ కుటుంబ సభ్యులలో ఒకరిగా పెంచుకున్న ఎద్దును ఆదివారం పట్టణంలోని గోశాలకు బహుకరణగా అందించారు. వివరాల్లో కెళితే.కుంటాల మండలం ఓలా గ్రామానికి చెందినటువంటి షేక్ వాహిద్ గత 16 సంవత్సరాలుగా తమ కుటుంబ సభ్యుల్లో ఒకరిగా పెంచుకున్నటువంటి ఎద్దును నేడు గోశాలకు బహుకరణ చేసి, జంతు ప్రేమను చాటుకున్నారు.మూగజీవాలను మచ్చిక చేసుకున్నాక, వాటి చివరి శ్వాస వరకు జీవించేలా చూడాలని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు.

# బోడుప్పల్ కొనసాగుతున్న భవన నిర్మాణ కార్మికుల సమ్మె

- బోడుప్పల్లో 381వ వారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు జ్ఞానమాల.
- గ్రేటర్ హైదరాబాద్ సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ క్షమాపణ చెప్పాలని డిమాండ్.
- తాపీ మేస్త్రీలకు మద్దతుగా ఇందిరాపార్క్ వద్ద నిరసన ధర్నా.
- బోడుప్పల్ భవన నిర్మాణ కార్మిక సంఘం చైర్మన్, నత్తి మైసయ్య.

**బోడుప్పల్/ జూన్ 7 ( ప్రజాతీర్పు )**

మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్లో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, బోడుప్పల్ భవన నిర్మాణ కార్మిక సంఘం చైర్మన్ నత్తి మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 381వ ఆదివారం జ్ఞానమాల సమర్పించి భారత రాజ్యాంగ నిర్మాణం కోసం ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా బోడుప్పల్ భవన నిర్మాణ సంఘం కార్మికులు అంబేద్కర్ విగ్రహానికి జ్ఞానమాల సమర్పించారు. ఈ సందర్భంగా నత్తి మైసయ్య మాట్లాడుతూ తాపీ మేస్త్రీలపై అనుచిత వ్యాఖ్యలు చేసి వారి మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసిన సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ యూనియన్ సభ్యులు తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ గత 8 రోజులుగా తాపీ మేస్త్రీల యూనియన్ కూడా సమ్మె నిర్వహిస్తుందని, ఈ సమ్మె సెంట్రింగ్ కాంట్రాక్టర్స్




క్షమాపణ చెప్పే వరకు కొనసాగుతుందని, భవన నిర్మాణ కార్మికులకు అంబేద్కర్ ఆశయ సాధన సంఘం మద్దతు ఉంటుందని తెలుపుతూ, అదేవిధంగా జూన్ 8వ తేదీ సోమవారం ఇందిరాపార్క్ వద్ద తాపీ మేస్త్రీల సమ్మెకు మద్దతుగా జరిగే ధర్నా కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నత్తి మైసయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భూ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు బుగ్గ మైసయ్య,గరుగుల యాకయ్య, రాపోలు వెంకటేష్, చిల్ల అంజయ్య, బోడుప్పల్ భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు వెంకిర్యాల లక్ష్మీ నరసయ్య, ఉపాధ్యక్షులు నిడుమనూరు బ్రహ్మయ్య, ఇంచార్జ్ బి నాగేశ్వర రావు, జడ శ్రీనివాస్, రామకృష్ణ, జి కొండయ్య, మెస్రం సాయి, బాలకుమార్. వల్లెపు శ్రీను,బండారు కురుమయ్య, జి శ్రీను,లక్ష్మీ నారాయణ, మాల్యాద్రి, మాయని శ్రీను ఎన్.వి సుబ్బారావు, వెంకట రత్నం తదితరులు పాల్గొన్నారు.



## సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన మేయర్ కొలగాని

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) జూన్ 7**

కరీంనగర్ నగర పాలక సంస్థ పరిధిలోని 12వ డివిజన్ రాశీచంద్రపూర్ కాలనీలో రూ 17 లక్షల మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరంలోని అన్ని డివిజన్లలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు అందించేందుకు సీసీ రోడ్లు, డ్రైనేజీలు ఇతర అభివృద్ధి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. రాశీచంద్రపూర్ కాలనీ ప్రజల దీర్ఘకాలిక అవసరమైన ఈ సీసీ రోడ్డు నిర్మాణం పూర్తయిన అనంతరం రాకపోకలు సులభతరం కావడంతో పాటు స్థానికులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని మేయర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వై సునీల్ రావు, కార్పొరేటర్ చొప్పరి జయశ్రీ వేణు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, స్థానిక నాయకులు మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.



## డివైడర్ను ఢీ కొట్టిన ఆర్టిసి బస్సు బోల్తా

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్) జూన్ 7**

మంచిర్యాల జిల్లా మందమర్రి పరిధి సింగరేణి కేకే మైన్ ఓపెన్ కాస్ట్ టోల్ ప్లాజా వద్ద ఆదివారం తెల్లవారుజామున ఆర్టిసి బస్సు బోల్తా పడిన ఘటన వెలుగు చూసింది వివరాల్లోకి వెళితే కొత్తగూడెం నుంచి బెల్లంపల్లికి వెళ్తున్న ఆర్టీసీ బస్సు తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో టోల్ ప్లాజా వద్ద డివైడర్ను ఢీ కొట్టి బోల్తా పడింది బస్సులో డ్రైవర్ కు స్వల్ప గాయాలు బస్సులో ఒక్కడే ప్రయాణికుడు ఉండడంతో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు స్థానిక ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు ఈ ప్రమాదానికి బస్సు అతివేగమే కారణమా? లేక డ్రైవర్ నిద్రలోకి జారు కోవడమే? కారణమా అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని స్వల్ప గాయాలైన డ్రైవర్ను ఆసుపత్రికి తరలించారు బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికుడు సురక్షితంగా ఉన్నాడు బస్సులో ప్రయాణికులు లేకపోవడంతో పెను ప్రమాదమే తప్పిందన్నారు టోల్ ప్లాజా సిబ్బంది బోల్తా పడిన బస్సును పక్కకు తొలగించే చర్యలు చేపట్టారు ప్రమాదం జరిగిన తీరుపై సంబంధిత అధికారులు చర్యలు చేపట్టారు.



## సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే గాడ్డి గారి విట్టల్ రెడ్డి

**(కపిల్ వాగ్మారే సిఆర్ కే,ప్రజా తీర్పు భైంసా) జూన్ 07**

నిర్మల్ జిల్లా తానూర్ మండలంలోని కోలూర్ తాండ గ్రామంలో మన ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, సుమారు 15 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మంజూరు చేయడం జరిగింది. సిసి రోడ్డు నిర్మాణం జరుగుతున్న పనులను మాజీ శాసనసభ్యులు గాడ్డిగారి విట్టల్ రెడ్డి పరిశీలించారు. నిధులు మంజూరు చేసిన ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుకీ,మాజీ శాసనసభ్యులు గాడ్డిగారి విట్టల్ రెడ్డికి,కోలూర్ తాండవాసులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మాజీ శాసనసభ్యులు గాడ్డి గారి విట్టల్ రెడ్డి,వెంట స్థానిక సర్పంచ్ పవర్ నిర్మల గణేష్,మాజి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ రాజన్న, మాజీ ఆత్మ చైర్మన్ పోత రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, ధర్మేందర్, కరీం, శంకర్ పటేల్, సలీం, ప్రకాష్ జాదవ్, బాలాజీ, మారుతి, మధుసూదన్ రెడ్డి, మరియు వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## జిల్లా వాసులు గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించడం అభినందనీయం

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**(దండే భూమన్న ప్రజా తీర్పు మంచిర్యాల జిల్లా ప్రతినిధి) జూన్ 7,**



హైదరాబాద్ లోని గచ్చిబౌలిలో మే 29న జరిగిన హల్లెల్ మ్యూజిక్ స్కూల్ గిన్నిస్ వరల్డ్ రికార్డ్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా వాసులు రికార్డు సాధి ంచడం అభినందనీయమని తెలిపారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో రికార్డు సాధించిన బొడ్డు కవిత, బొడ్డు అన్విత ఏంజిల్ లను అభినందించారు. 22 దేశాల నుండి 2 వేలమంది కీబోర్డ్ వాయిద్య కారులు పాల్గొన్న గిన్నిస్ అచీవర్స్ మీట్ లో ప్రతిభ కనబరిచిన 777 మంది విద్యార్థులు ఎంపికయ్యారని, వీరిలో జిల్లాకు చెందిన తల్లి, కూతుర్లు ఎంపిక కావడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొడ్డు రాజలింగు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమం ఘనంగా నిర్వహణ

**కోరుట్ల జూన్ 7 (ప్రజాతీర్పు)**

పాఠశాలలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో శ్రీ ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమంలో భాగంగా శనివారం కల్లూర్ గ్రామంలో బడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో గ్రామంలో అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించేందుకు ఉపాధ్యాయులు,ప్రజాప్రతినిధులు ఇంటింటికీ వెళ్లి తల్లిదండ్రులను కలుసుకుని ప్రభుత్వ పాఠశాలల్లో లభించే సౌకర్యాలు, నాణ్యమైన బోధన, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు తదితర అంశాలపై వివరించారు.ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిట్నేని లత--రమేష్, ఉప సర్పంచ్ జంగా స్వామి, వార్డు సభ్యుడు రామగిరి శ్రీధర్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, గ్రామ పెద్దలు దొంతుల దేవేందర్, క్యాతం రమేష్, సోమిశెట్టి చిన్న మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి, విద్యార్థుల చేరికల పెంపునకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఈ సందర్భంగా వారు కోరారు.




## సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన బడిబాట కార్యక్రమం గోపాల్‌నగర్‌లో ఘనంగా నిర్వహణ

**(వి వెంకటేష్ ప్రజా తీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్) జూన్ 7**

మంచిర్యాల జిల్లా తాండూరు మండలం గోపాల్‌నగర్ గ్రామ పంచాయతీలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన బడిబాట కార్యక్రమాన్ని పెద్దలు గడ్డం వినోద్ ఆదేశాల మేరకు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాండూరు మండల విద్యాశాఖ అధికారి ఎంఈఓ, దుర్గం శ్రీనివాస్, ఉపాధ్యాయులు ఆనంద్ పాల్గొని విద్యార్థులకు విద్య ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో తాండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ పెద్దబోయిన శంకర్, గోపాల్‌నగర్ గ్రామ సర్పంచ్ గాట్ల నర్సయ్య పాల్గొని ప్రతి విద్యార్థి పాఠశాలలో చేరి నాణ్యమైన విద్యను అభ్యసించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రభుత్వ విద్యాభివృద్ధి కార్యక్రమాలను విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని నాయకులు పిలుపునిచ్చారు.

## ప్రజా సేవే పరమాధిగా పార్టీ కార్యకర్తలకు అండగా

**కాసాని చంద్రమోహన్**

**భద్రాద్రి కొత్తగూడెం రూరల్, జూన్ 7 (ప్రజా తీర్పు )**



నీతి, నిజాయితీ విలువలున్న నాయకుడు , నిజమైన ప్రజా సేవకుడు అశ్వారావుపేట మండల బీఆర్ఎస్ పార్టీ నాయకుడు కాసాని చంద్ర మోహన్ అని మండలంలో పలువురు చర్చించుకోవడం మొదలైంది. ఈనాటి రాజకీయాల్లో ఒక నూతన ఒరవడిని సృష్టిస్తున్న మంచి వ్యక్తిత్వం గల నాయకుడని మండల వ్యాప్తంగా ముమ్మరంగా ప్రచారం జరుగుతుంది. మండలంలో ఏదో ఒకచోట రాజకీయ చర్చ జరుగుతున్న సందర్భంలో ముందుగా కాసాని చంద్ర మోహన్ దంపతులు పేరు ప్రధానంగా వినబడుతుంది. రాజకీయలకు అతీతంగా చర్చించుకోవడంతో పాటు అశ్వారావుపేటలో స్పెషల్ ఎట్రాక్షన్ గా కాసాని చంద్రమోహన్ దంపతులు రాజకీయాలలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. ఇకపోతే మండలంలో బీఆర్ఎస్ పార్టీ పటిష్టకు కాసాని చంద్రమోహన్ చేస్తున్న కృషి బాగుందని,కార్యకర్తలలో నూతన ఉత్తేజం నింపుతున్నారని పేట గులాబీ కార్యకర్తలు తమ ఆనందాన్ని వ్యక్తపరుస్తున్నారు. మండలంలో కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా, ఇబ్బందులు కలిగిన కాసాని చంద్ర మోహన్ వెంటనే స్పందించి వారికి ఆర్థిక సహకారాలు అందిస్తు అండగా ఉంటున్నారు. ప్రజా సేవే పరమాధిగా పనిచేస్తున్నారు. ఇది కదా పార్టీ కార్యకర్తలు కోరుకునేది. ఇంకా అయన కుటుంబ సభ్యులు ప్రజా సేవకు అంకితం అయ్యారు. ఆధునిక కంప్యూటర్ యుగములో ఉరుకుల పరుగుల జీవితంలో మానవత్వం మర్చిపోతున్న నేటి సమాజంలో.. ఆపదలో ఉన్న అభాగ్యులకు సహాయం చేస్తూ చేయూతనివ్వటంలో ముందుంటున్నారు కాసాని చంద్ర మోహన్. ఒక సందర్భంలో అయన మాట్లాడుతూ.. ఎన్ని ఆస్తులు డబ్బులు సంపాదించినప్పటికీ కలగని సంతృప్తి ఆపదలో ఉన్న వారిని ఆదుకోవటంలేనే సంతృప్తి ఉంటుందని కాసాని అన్నారు. మనం సహాయం చేయటం వలన వారి జీవితాల్లో మార్పు రానప్పటికీ తక్షణంగా వారికి ఎంతో ఆసరాగా ఉంటుందని సమాజంలో ఎంతో మంది ధనవంతులు,కోటేశ్వర్లు ఉన్నప్పటికీ నిరుపేద అభాగ్యులకు సహాయం చేయడానికి ముందుకు రావాలని నిరుపేదలను ఆదుకోవాలని కోరారు . ఒకవైపు పార్టీ కార్యక్రమంలో చురుకుగా ఉంటూ ప్రజా సేవకు అంకితమైన ఈ లీడర్ బీఆర్ఎస్ పార్టీలో ఉండటం కార్యకర్తకు భరోసా కలిగి పార్టీకు బలం వచ్చిందని మండల రాజకీయ విశ్లేషకులు చర్చించుకుంటున్నారు.

## దేశంలో పడిపోతున్న జననాల రేటు!.. రీప్లేస్‌మెంట్ స్థాయి కంటే దిగువకు

దేశంలో సంతానోత్పత్తి రేటు(టీఎఫ్ఆర్) దశాబ్దాల్లో మొదటిసారిగా రీప్లేస్‌మెంట్ స్థాయి కంటే కిందికి పడిపోయింది. కేంద్ర హోం శాఖ పరిధిలోని రిజిస్ట్రార్ జనరల్, సెన్సస్ కమిషనర్ కార్యాలయం ప్రచురించిన 'శాంపిల్ రిజిస్ట్రేషన్ సిస్టమ్ స్టాటిస్టికల్ రిపోర్ట్ 2024' ప్రకారం.. దేశంలో సంతానోత్పత్తి రేటు క్షీణించింది. రాబోయే సంవత్సరాల్లో దేశ జనాభా పెరుగుతుందని భావిస్తున్నప్పటికీ సంతానోత్పత్తి స్థాయి మళ్లీ 2.15 కంటే పైకి పెరుగకపోతే, దాని వృద్ధిలో క్రమంగా క్షీణత కనిపిస్తుంది. భారతదేశ రీప్లేస్‌మెంట్ స్థాయి 2.1 బెంచ్‌మార్క్ కంటే కిందకు పడిపోయిందని నివేదిక పేర్కొన్నది. రీప్లేస్‌మెంట్ లెవల్ అంటే జనాభా పెరుగకుండా లేదా తగ్గకుండా ఒక తరం నుంచి మరో తరానికి తనను తాను పునఃస్థాపించుకోవడానికి ప్రతి మహిళ కలిగి ఉండాల్సిన పిల్లల సంఖ్య. ఒక దేశం సంతానోత్పత్తి రేటు చాలా కాలం పాటు ఈ స్థాయి కంటే తక్కువగా ఉంటే జనాభా క్రమంగా క్షీణిస్తుంది.

# కురవి మండలంలో వివిధ గ్రామాల మహిళా సమైక్య బిల్డింగ్ ల శంకుస్థాపన

- శంకుస్థాపన ప్రారంభించిన డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డా.రామచంద్రు నాయక్

**కురవి జూన్ 07 (ప్రజా తీర్పు)**



కురవి మండలంలోని బి బి నాయక్ తండా కేంద్రంలోనే కాకుండా వివిధ గ్రామాల మహిళా సమైక్య బిల్డింగ్ ల శంకుస్థాపన కార్యక్రమాన్ని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్.జాటోత్ రామచంద్రనాయక్ ఘనంగా ప్రారంభించారు. ఈ బిల్డింగ్ లు ప్రాంతీయ మహిళా సమైక్య సంఘాల కార్యకలాపాలకు ఆధునిక వేదికను అందిస్తాయి. మహిళల సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక చురుకుదనం మరింతగా ప్రోత్సహించబడుతుంది. కార్యక్రమాన్ని ప్రారంభించిన డాక్టర్.రామచంద్రనాయక్ మాట్లాడుతూ.. "ప్రతీ మహిళా సంఘం సమాజంలోని ప్రతి కుటుంబానికి సుస్థిర మార్గదర్శకంగా నిలవాలి" అని పేర్కొన్నారు. ఈ శంకుస్థాపన డోర్నకల్ నియోజకవర్గంలో మహిళా సాధికారతకు,సమగ్ర అభివృద్ధికి కొత్త ఇంధనాన్ని అందిస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి బి నాయక్ తండ, కందికొండ సర్పంచ్ లు భూక్య కవిత - సుధాకర్,తోడుసు నాగార్జున,బి బి నాయక్ తండ, కందికొండ గ్రామ ఉపసర్పంచ్ కొర్ని సునీత - చందు (నరేష్ ),బి బి నాయక్ తండ,కందికొండ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగేష్, సైదులు, ప్రభుత్వ అధికారులు, మహబూబాబాద్ జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ నాయక్,కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వీరభద్రం గౌడ్,గుండ్రాతిమడుగు పిఎసియస్ చైర్మన్ గార్లపాటి వెంకటరెడ్డి, టిపిసిసి స్టేట్ డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి డా.వీరన్న నాయక్, జిల్లా నాయకులు వేణు గోపాల్ రెడ్డి,ఆలయ ధర్మకర్త బాలగాని శ్రీనివాస్,కురవి మండలం లోని సర్పంచ్,ఉప సర్పంచ్ లు,మండల యూత్ నాయకులు,కురవి మండల మహిళా గ్రూప్ సంఘాల నాయకురాలు,తదితరులు పాల్గొన్నారు.



## కన్యకా పరమేశ్వరి ఆలయంలో కుంకుమ పూజ

**టిటిడి ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు**

**(దుర్గం నగేష్, ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాప్ రిపోర్టర్), జూన్ 6**

సుల్తానాబాద్‌లోని శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో టిటిడి ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం మహిళలు లక్ష్మీ అమ్మవారికి కుంకుమ పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా ధర్మాచార్యులు మెంగని చంద్రశేఖర్ మాట్లాడుతూ, తిరుమల తిరుపతి దేవస్థానంలో నిర్వహించే ధార్మిక కార్యక్రమాలను గ్రామీణ ప్రాంత ప్రజలకు చేరవేయాలనే ఉద్దేశంతో ధర్మ ప్రచార పరిషత్ ద్వారా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ఈ నెల 2 నుంచి 6వ తేదీ వరకు వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఆలయ అర్చకుడు వల్లకొండ మఠం మహేష్ ఆధ్వర్యంలో కుంకుమ పూజ నిర్వహించగా, అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. గత మూడు రోజులుగా అల్లంకి వైకుంఠం నిర్వహించిన ప్రవచనాల్లో భక్తి మార్గం గొప్పతనాన్ని, భక్తుడికి భగవంతుడికి మధ్య ఉన్న అనుబంధాన్ని వివరించినట్లు తెలిపారు. శనివారం ఉదయం 8 గంటలకు నిర్వహించే నగర సంకీర్తనతో కార్యక్రమాలు ముగుస్తాయని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని చంద్రశేఖర్ కోరారు. కార్యక్రమ నిర్వహణకు సహకరించిన ఉమ్మడి వరంగల్--కరీంనగర్ జిల్లాల టిటిడి కోఆర్డినేటర్ రామిరెడ్డి కృష్ణమూర్తికి గ్రామ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆలయ చైర్మన్ మారుతి, అర్చకుడు మహేష్, ప్రవచనకర్త అల్లంకి వైకుంఠంలను చంద్రశేఖర్ శాలువాతో సత్కరించారు. ప్రతిగా వారు కూడా చంద్రశేఖర్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వైశ్య సంఘం నాయకులు కొమురవెల్లి భాస్కర్, అల్లంకి ఆనందం, సత్యనారాయణ, పల్ల కిషన్, లెక్కల శంకరయ్యతో పాటు స్థానిక భక్తులు పాల్గొన్నారు.

## తీగలగుంటపల్లి పాల ఉత్పత్తిదారుల సంస్థ అధ్యక్షుడిగా వరుసగా 10వసారి మేకల రజనీకాంత్ రెడ్డి ఎన్నిక

**కోహెడ జూన్ 7 (ప్రజాతీర్పు)**



సిద్దిపేట జిల్లా కోహెడ మండలం తీగలగుంటపల్లి గ్రామ పాల ఉత్పత్తిదారుల సంస్థ అధ్యక్షులుగా మేకల రజనీకాంత్ రెడ్డి వరుసగా పదవసారి అధ్యక్షులుగా ఎన్నికైనారు. ఈ మేరకు ఆదివారం జరిగిన పాల ఉత్పత్తిదారుల సర్వసభ్య సమావేశంలో రజనీకాంత్ రెడ్డిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రజనీకాంత్ రెడ్డి మాట్లాడుతూ పాల ఉత్పత్తిదారుల శ్రేయస్సే లక్ష్యంగా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. వరుసగా పదవ సారి తనని ఎన్నుకున్నందుకు సంఘ సభ్యులకు గ్రామ ప్రజలకు పాల ఉత్పత్తిదారులకు రజనీకాంత్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

## ప్రైవేటు పాఠశాలలో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలి

- ట్రైబల్ జర్నలిస్ట్ యూనియన్ స్టేట్ కన్వీనర్ గుగులోతు కళ్యాణి నాయక్
- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు

**చెన్నారావుపేట, జూన్ 07 (ప్రజా తీర్పు ప్రతినిధి)**



రాష్ట్రంలో విచ్చలవిడిగా పెరుగుతున్న ప్రైవేటు పాఠశాల ఫీజులను అరికట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం తక్షణమే ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాల ని స్టేట్ కన్వీనర్ గుగులోతు కళ్యాణి నాయక్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యా వ్యాపారమే పరమపారదిగా సాగుతున్న ప్రవేట్ విద్యా సంస్థల ధనదహానానికి సామాన్య మధ్యతరగతి తల్లిదండ్రులు బలైపోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజుల పేరుతో ప్రైవేట్ స్కూల్ యజమాన్యులు తల్లిదండ్రులను మానసికంగా ఆర్థికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నాయని మండిపడ్డారు. విద్య ప్రమాణాలను పెంచడం పక్కనపెట్టి కేవలం లాభార్జనే ధ్యేయంగా విద్యా వ్యవస్థను నడుపుతున్నారని విమర్శించారు. స్కూల్ క్యాంపస్ లలో విగ్రహాలపై చర్యలు తీసుకోవాలి ప్రభుత్వ అనుమతులు లేకుండా విద్యాశాఖ నిబంధనలను విరుద్ధంగా పాఠశాల ప్రాంగణంలోనే పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, టై బెల్ట్, యూనిఫామ్ లను విక్రయిస్తూ ప్రైవేటు యాజమాన్యాలు దోపిడీకి తెరలేపాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. బయట మార్కెట్ కంటే రెట్టింపు ధరలకు ఈ వస్తువులను పాఠశాలల్లోనే కొనాలని తల్లిదండ్రులపై ఒత్తిడి తీసుకురావడం అన్యాయం అన్నారు కళ్ళముందే ఇంతటి దోపిడీ జరుగుతున్న విద్యాశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వెనుక ఉన్న అంతర్యమేమిటని వారు ప్రశ్నించారు.? తెలంగాణ ప్రభుత్వం తక్షణమే ఒక బలమైన ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని నిబంధనలు ఉల్లంఘించి స్కూల్ క్యాంపస్ లలో పుస్తకాలు, యూనిఫామ్ లు విక్రయిస్తున్న విద్యాసంస్థలపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ప్రతి పాఠశాలలో ఫీజుల వివరాలను, నిబంధనలను పారదర్శకంగా బోర్డులపై ప్రదర్శించేలా చూడాలన్నారు సామాన్యునికి విద్యను దూరం చేస్తున్న ఇటువంటి ధోరణిపై విద్యాశాఖ అధికారులు తక్షణమే స్పందించి తనిఖీలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.

## చీరల కుప్ప కింద దొరికిపోయిన టీఎంసీ మోస్ట్ వాంటెడ్

పశ్చిమబెంగాల్‌లో 2021 ఎన్నికల తర్వాత హింస కేసు లో నిందితునిగా ఉన్న ఒక తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ) కార్యకర్తను పోలీసు లు అరెస్ట్ చేశారు. నిందితుడు ఒక ఇంటిలో దాక్కున్నాడని పోలీసులకు పక్కా సమాచారం అందింది. దీంతో వారు ఆ ఇంటిపై దాడి చేయగా, అత ను చీరల కుప్ప కింద దాక్కొని ఉండటాన్ని గుర్తించి పట్టుకున్నారు. నాటి హింసాత్మక ఘటనల తర్వాత నుంచి పరారీలో ఉన్నాడు. కేసుపై తదుపరి దర్యాప్తు కొనసాగుతున్నదని తెలిపారు. పోలీసుల నుంచి తప్పించుకోనేందుకు చీరల కుప్పలో దాక్కోవడం సోషల్ మీడియాలో వైరల్ అవుతూ, అందరి దృష్టిని ఆకర్షిస్తున్నది. నిందితుడిని ఉదయపూర్ నివాసి బ్రహ్మానంద చక్రవర్తిగా పోలీసులు గుర్తించారు.

# బిఎల్ఎల శిక్షణను విజయవంతం చేయాలి

- ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్
- ఎస్ఐఆర్ పై ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) జూన్ 07**




ఈనెల జూన్ 14ఆదివారం రోజున సాయంత్రం 6గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు నగరంలోని గోదాంగడ్డ ఎస్బిఎస్ ఫంక్షన్ హాల్ లో ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ పిలుపునిచ్చారు. ఆదివారం నగరంలోని 37, 32, 33, 34, 05వ డివిజన్ల పరిధిలో శాసాహేబ్ మొహల్ల రజ్వీచమన్ సిటిజన్ కాలనీ సలఫీ నగర్ హుస్సేనీపుర ఆల్ మంజూర్ ఫంక్షన్ హాల్ రోడ్ ప్రాంతంలో ఎస్ఐఆర్ ప్రక్రియపై ఓటర్ మ్యాపింగ్ చేయించుకోవాల్సిన ఆవశ్యకతపై, ర్యాలీ ద్వారా డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గులాం అహ్మద్ మాట్లాడుతూ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో సుమారు 1500మంది ప్రతినిధులతో, 390మంది బూత్ లెవల్ ఏజెంట్లతో భారీ స్థాయిలో సుశిక్షితులైన మాస్టర్ ట్రైనర్లతో, ట్రైనింగ్ వర్క్ షాప్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జూన్ 24వరకు ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియపై ఎస్ఐఆర్ ఆవశ్యకతపై నగరంలోని దాదాపు అన్ని డివిజన్లలో డోర్ టు డోర్ అవగాహన కార్యక్రమాలను, ర్యాలీలు, పాదయాత్రల ద్వారా నిర్వహిస్తామని వెల్లడించారు. అలాగే కరీంనగర్ దారుస్సలామ్ లో ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియపై ఉదయం 10గంటల నుండి రాత్రి 9గంటల వరకు హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. కుల, మతాలకతీతంగా ప్రజలందరూ ఎస్ఐఆర్ ఓటర్ మ్యాపింగ్ ను చేయించుకోవాలని కోరారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే కరీంనగర్ ఎంఐఎం కార్యాలయం దారుస్సలాంలో సలహాలు, సూచనలు, సహాయాన్ని అందించడానికి ఎంఐఎం పార్టీ వాలంటీర్లు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. నగరంలో పూర్తిస్థాయిలో ప్రతి ఒక్క పౌరుడిని ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియలో పాల్గొనే విధంగా విస్తృతంగా ఎంఐఎం పార్టీ ద్వారా తమ అధినేత అసదుద్దీన్ ఒవైసీ ఆదేశాల మేరకు ప్రచారం నిర్వహించి తీరుతామన్నారు. ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియలో పాల్గొని ఓటు మ్యాపింగ్ చేయించుకోకుంటే ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం ఉందని, ఒకవేళ ఓటు హక్కు కోల్పోతే భారత పౌరసత్వం రద్దు అవ్వడంతో పాటు, బ్యాంకు ఖాతాలు ఫ్రీజ్ అవుతాయని, తమ తమ పేర్లపై ఉన్న ఆస్తులకు సంబంధించిన రిజిస్ట్రేషన్లు రద్దు అవుతాయని, ప్రభుత్వం వాటిని స్వాధీనం చేసుకునే అవకాశం ఉందన్నారు. ఈకార్యక్రమంలో ఎంఐఎం జాయింట్ సెక్రటరీ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రీ యూసుఫ్, కోకార్పొరేటర్ సయ్యద్ ఇబ్రహీం బియబాని మాజీ కార్పొరేటర్ అహ్మద్ మొహియుద్దీన్ బాబుజానీ అరిఫ్ అహ్మద్ వాజిద్ అలీఖాన్ ఖాజా మజారోద్దీన్ అన్నేమల్ల సురేష్ గాలి రాజు తాజుద్దీన్ సాజిద్ వసీం ఇంతియాజ్ మిర్జా మేరాజ్ షబ్బీర్ మిర్జా పాషా షాకిర్ నహ్దీ సాలాం చావూష్ ఆయా డివిజన్ల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ చరిత్రను తెలంగాణ ప్రజలే నిర్మించాలి

- దొడ్డి కొమరయ్య సినిమా ద్వారా పోరాట గాథకు రూపం
- వాల్ పోస్టర్ ఆవిష్కరణలో డొంకెన రవీందర్

**(దుర్గం నగేష్, ప్రజాతీర్పు, పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), జూన్ 8**



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య జీవిత చరిత్ర ఆధారంగా రూపొందుతున్న సినిమా తెలంగాణ చరిత్రను తెలంగాణ ప్రజలే నిర్మించే గొప్ప ప్రయత్నమని సినిమా నిర్మాణ కమిటీ గౌరవ సలహాదారు డొంకెన రవీందర్ అన్నారు. ఆదివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద జిల్లా దొడ్డి కొమరయ్య సినిమా నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో సినిమా వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం కళాకారుల ఆటపాటలతో ర్యాలీ నిర్వహించి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తదుపరి నందన గార్డెన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా నుంచి సినిమా నిర్మాణంలో సహ నిర్మాతలుగా భాగస్వాములైన 26 మందిని ప్రశంసా పత్రాలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డొంకెన రవీందర్ మాట్లాడుతూ, దర్శకుడు ఎన్. సేనాపతి వెయ్యి మంది సహ నిర్మాతలతో దొడ్డి కొమరయ్య సినిమాను నిర్మించాలనే సంకల్పం అభినందనీయమన్నారు. తెలంగాణ చరిత్రను ప్రజల భాగస్వామ్యంతో వెండితెరపై ఆవిష్కరించే ప్రయత్నం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. జిల్లా చైర్మన్ బత్తుల శంకర్ మాట్లాడుతూ, తెలంగాణ కోసం పోరాడిన వీరుల చరిత్రలు నేటి తరానికి తెలియాల్సిన అవసరం ఉందన్నారు. దర్శకుడు ఎన్. సేనాపతి మాట్లాడుతూ, తొలి అమరుడు దొడ్డి కొమరయ్య జీవితాన్ని చిత్రంగా మలచడం తన అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. కార్యక్రమంలో సహ నిర్మాతలు పొట్యాల మల్లేశం, ఆకుల స్వామి, వివేక్ పటేల్, ఆరెల్లి మల్లేష్, కుమారస్వామి, నూనె రాజేశం, కటకం కమలాకర్ పటేల్, దుంప నరసయ్య, జనగామ రవి, రంగం దశరథం, దాసరి రామస్వామి, మొలుగు నరేష్, గాజుల ఓదెలు తదితరులు పాల్గొన్నారు.



## ఆహారభద్రత పై అంగన్వాడి ఉపాధ్యాయులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,జూన్ 07(ప్రజాతీర్పు ):**

అంగన్వాడీలలో నాణ్యమైన పోషకాహారం అందించాలని జిల్లా ఆహార భద్రత అధికారి సునీత అన్నారు."ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక", ప్రపంచ ఆహార భద్రతా దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఆదివారం అంగన్వాడీ ఉపాధ్యాయులకు ఆహార భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా ఆహార భద్రతాధికారి సునీత మాట్లాడుతూ, సమాజంలో చిన్న పిల్లలు, గర్భిణులు, బాలింతల ఆరోగ్య సంరక్షణలో అంగన్వాడీ కేంద్రాల పాత్ర అత్యంత కీలకమైనదని పేర్కొన్నారు. ప్రపంచ ఆహార భద్రతా దినోత్సవం సందర్భంగా అంగన్వాడీ ఉపాధ్యాయులకు ఆహార నాణ్యత, భద్రతా ప్రమాణాలపై పూర్తి అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని వివరించారు. అంగన్వాడీ కేంద్రాలలో సరఫరా చేసే ఆహార పదార్థాల నిల్వ, వంట తయారీ విధానాలలో పరిశుభ్రత పాటించాలని స్పష్టం చేశారు. పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించడం ప్రతి ఒక్కరి బాధ్యతని గుర్తుచేశారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లక్ష్యాలను సాధించడంలో భాగంగా, జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలలో నాణ్యమైన ఆహార నియమాలు అమలయ్యేలా నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని, భవిష్యత్తులోనూ ఇలాంటి మరిన్ని అవగాహన కార్యక్రమాల ద్వారా జిల్లాను ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దుతామని ఆమె భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి వినూత్న, అంగన్వాడి టీచర్లు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ఈదురు గాలులకు రహదారికి అడ్డంగా విరిగిన చెట్లు

వెంటనే స్పందించిన అక్కన్నపేట పోలీసులు..

**సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ జూన్ 07 (ప్రజా తీర్పు )**

అక్కన్నపేట మండలానికి వెళ్లే ప్రధాన రహదారిలోని జనగామ క్రాస్ వద్ద ఆదివారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన వర్షం కారణంగా చెట్లు విరిగి రోడ్డుపై పడటంతో వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న వెంటనే అక్కన్నపేట పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని ట్రాక్టర్ డోజర్ సహాయంతో రోడ్డుపై పడిన చెట్లను తొలగించారు. అనంతరం ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించి వాహనాల రాకపోకలను పునరుద్ధరించారు. వర్షం కారణంగా ఏర్పడిన సమస్యను తక్షణమే పరిష్కరించి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టిన అక్కన్నపేట పోలీస్ సిబ్బందిని స్థానికులు, వాహనదారులు అభినందించారు. పోలీసులు వేగంగా స్పందించి రహదారిపై పడిన చెట్లను తొలగించడంతో ప్రమాదం తప్పిందని ప్రయాణికులు పేర్కొన్నారు.



## అశ్వారావుపేటలో ఉచిత ఆరోగ్య పరీక్షల శిబిరానికి విశేష స్పందన

ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలే లక్ష్యం : డాక్టర్ లహరి

**భద్రాద్రి కొత్తగూడెం రూరల్, జూన్ 7(ప్రజా తీర్పు )**

అశ్వారావుపేట :డాక్టర్ సురేష్ రామాల ఆధ్వర్యంలోని న్యూ స్టార్ చిల్డ్రన్స్ అండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్వహించిన ఉచిత మెడికల్ స్క్రీనింగ్ టెస్ట్ శిబిరం అశ్వారావుపేటలో విజయవంతంగా జరిగింది. భద్రాచలం రోడ్డులోని వినాయకుడి గుడి సమీపంలో నిర్వహించిన ఈ శిబిరానికి స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వైద్య సేవలను వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ భీమిరెడ్డి లహరి (ఎం.డి జనరల్ మెడిసిన్) ప్రజలను ఆప్యాయంగా పలకరించి వారి ఆరోగ్య సమస్యలను తెలుసుకుని తగిన వైద్య సలహాలు, మందులు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీపీ, షుగర్, గుండె, కిడ్నీ, లివర్ సంబంధిత వ్యాధులతో పాటు మలేరియా, డెంగ్యూ, వైరల్ జ్వరాలు మరియు ఇతర ఆరోగ్య సమస్యలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. డాక్టర్ సురేష్ రామాల ఆధ్వర్యంలో చిన్నపిల్లలు, పెద్దల కోసం న్యూ స్టార్ చిల్డ్రన్స్ అండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మరింత విస్తృత సేవలతో అందుబాటులోకి వస్తోందని పేర్కొన్నారు. తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్య సేవలు అందించడమే తమ లక్ష్యమని, ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో హాస్పిటల్ మేనేజర్ యర్రంశెట్టి రవి, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ పాలకొల్లు శ్రీను పాల్గొని ఏర్పాట్లను పర్యవేక్షించారు. శిబిరం విజయవంతం కావడంలో వారు కీలక పాత్ర పోషించారు. ఉచిత ఆరోగ్య శిబిరానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని నిర్వాహకులు తెలిపారు.



## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించిన జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్

**నర్సంపేట జూన్ 7 (ప్రజాతీర్పు)**

నెక్కొండ మండలం చంద్రుగొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మాంకాల దేవేందర్ తండ్రి మాంకాల చిన్న ఎల్లయ్య ఇటీవల అనారోగ్యం కారణంగా మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి =ం:7000 రూపాయలు ఆర్థిక సహాయం అందించిన జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్ , జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు బక్కి నరేష్, ఉప సర్పంచ్ బుద్దె సంపత్, వార్డు మెంబెర్స్ బక్కి రాజశేఖర్,కొమ్ముల చిన్నారి,కంకణాల మహేందర్,దాసరి సంపత్, శాగంటి రాంనర్సయ్య,కొత్తూరు నవీన్,కంకణాల అజయ్,బాకీ మహేష్, బాకీ కర్ణాకర్, బాగతి మొగిలి,శాగంటి వీరాస్వామి,అడుప కృష్ణ, తదితరులు పాల్గొన్నారు

## మాదిగ హక్కుల దండోరా ( ఎం హెచ్ డి) నర్సంపేట నియోజకవర్గ ఇన్‌చార్జిగా సౌరపు ప్రసంగి: డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ రాష్ట్ర అధ్యక్షులు

**నర్సంపేట జూన్ 7 (ప్రజా తీర్పు)**



మాదిగ హక్కుల దండోరా ( ఎం.హెచ్.డి) రాష్ట్ర కమిటీ అధ్యక్షులు రేగుంట సునీల్ మాదిగ ఆదేశాల మేరకు సంస్థను గ్రామ స్థాయి నుండి మరింత బలోపేతం చేయడం, మాదిగ సమాజ హక్కుల సాధన కోసం ఉద్యమాన్ని విస్తరించడం లక్ష్యంగా నర్సంపేట నియోజకవర్గ ఇన్‌చార్జిగా సౌరపు ప్రసంగి ని నియమించినట్లు రాష్ట్ర ముఖ్య సలహాదారు కొమ్ముల బాబు (గెజిటెడ్ హెడ్‌మాస్టర్, రిటైర్డ్) మరియు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ తెలిపారు. హనుమకొండ చౌరస్తా కాకాజీ కాలనీలోని డాక్టర్ రామకృష్ణ హాస్పిటల్ లో నియామక పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మాదిగ సమాజానికి రాజ్యాంగబద్ధ హక్కులు, సామాజిక న్యాయం, ఎస్సీ వర్గీకరణ అమలు, విద్యా ఉపాధి అవకాశాల సాధన కోసం మాదిగ హక్కుల దండోరా నిరంతరం పోరాటం చేస్తోందని పేర్కొన్నారు. నూతనంగా నియమితులైన సౌరపు ప్రసంగి నర్సంపేట నియోజకవర్గ పరిధిలోని గ్రామాలు, మండలాలలో సంస్థను మరింత బలోపేతం చేసి, యువతను ఉద్యమంలో భాగస్వాములను చేయాలని, మాదిగ సమాజ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఈ నియామకంతో నర్సంపేట నియోజకవర్గంలో మాదిగ హక్కుల దండోరా కార్యకలాపాలు మరింత వేగవంతమవుతాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దండోరా సభ్యులు పాల్గొన్నారు.



## ధరల పెరుగుదలపై ఈ నెల10న కలెక్టరేట్ ఆందోళనకు తరలి రండి

సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి పిలుపు

**కురవి జూన్ 07 (ప్రజా తీర్పు)**

ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలు నియంత్రించాలని కలెక్టరేట్ వద్ద ఈ నెల10న సిపిఐ ఆధ్వర్యంలో జరిగే ఆందోళనలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. సిపిఐ కురవి మండలం కౌన్సిల్ సమావేశం పార్టీ కార్యాలయంలో జరగగా ముఖ్య అతిథిగా పాల్గొన్న సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గత 12 సంవత్సరాల బిజెపి పాలనా వైఫల్యం వలన నిత్యావసర వస్తువుల ధరలు పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు అడ్డు అదుపు లేకుండా పెరిగాయని, కార్పొరేట్ కంపెనీలకు వేలకోట్ల రూపాయలు రాయితీలు ఇస్తూ సామాన్యుడిపై విపరీతమైన ధరల పెరుగుదలతో మోయలేని పెనుభారాన్ని మోపుతూ, మోదీ గారడి మాటలతో ప్రజలను ధగా చేస్తూ పాలన సాగిస్తున్నాడని, ప్రజల ఆదాయాలు ఏమాత్రం పెరగకపోగా ఖర్చులు మాత్రం విపరీతంగా పెరిగిపోతూ పేదరికం, నిరుద్యోగం మునుపెన్నడూ లేని విధంగా పెరిగినా కేంద్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుందని,ధరల పెరుగుదలతో సామాన్యుడునీ లూటీ చేస్తున్న బిజెపి దివాలకోరు పాలన పై ప్రజలు నిరసన ఆందోళన కార్యక్రమాలతో తిరుగుబాటు చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సిపిఐ సీనియర్ నాయకులు బుడమ వెంకన్న,టౌన్ కార్యదర్శి తురక రమేష్,దూదికట్ల సారయ్య,కన్నె వెంకన్న,రమేష్ బాబు,కలగూర నాగరాజు పాల్గొన్నారు.

## దేశ ఆహార భద్రతను పరిరక్షిద్దాం

- తెలంగాణ రైతు సంఘం
- రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము పిలుపు

**జమ్మికుంట జూన్ 07 ప్రజాతీర్పు**



దేశ ఆహార భద్రతకు వెన్నెముకగా నిలుస్తున్న ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఎఫ్ సీ ఐ ని బలహీనపరిచే ప్రయత్నాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని తెలంగాణ రైతు సంఘం కరీంనగర్ జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము డిమాండ్ చేశారు. ఆదివారం ఇల్లంతకుంట మండల కేంద్రంలో నిర్వహించిన ఒక సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ, రైతుల నుంచి కనీస మద్దతు ధర (ఎం ఎస్ పి)కు ధాన్యాన్ని కొనుగోలు చేసి, ప్రజా పంపిణీ వ్యవస్థ (పి డి ఎస్) ద్వారా పేదలకు ఆహార భద్రత కల్పించడంలో ఎఫ్ సీ ఐ అత్యంత కీలక పాత్ర పోషిస్తోందని కొనియాడారు. అలాంటి ప్రభుత్వ రంగ సంస్థను అదానీ, అంబానీ వంటి కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆయన మండిపడ్డారు.ఈ ప్రైవేటీకరణ విధానాలు రైతులకు, పేదలకు దేశ సార్వభౌమత్వానికే తీవ్ర నష్టం కలిగిస్తాయని హెచ్చరించారు. "ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ, ప్రైవేటీకరణ పేరుతో కార్పొరేట్లకు దేశ సంపదను దోచిపెట్టే విధానాలను ప్రజలు, రైతులు ఐక్యంగా తిప్పికొట్టాలి." రైతుల ప్రయోజనాలను కాపాడాలన్నా, పేదలకు రేషన్ వ్యవస్థను బలోపేతం చేయాలన్నా ఎఫ్ సీ ఐ ని పరిరక్షించుకోవడం మనందరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా కార్పొరేట్ అనుకూల వైఖరిని వీడి, దేశ రైతాంగం, సాధారణ ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని నిర్ణయాలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణకై సాగే పోరాటంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.



## నిర్లక్ష్యంగా పొలాలకు నిప్పంటించిన వారిపై చట్టపరమైన చర్యలు

బుగ్గారం ఎస్ఐ జి. సతీష్...

**( కుమారస్వామి ప్రజాతీర్పు జగిత్యాల రూరల్) జూన్07**

జగిత్యాల జిల్లా బుగ్గారం మండల పరిధిలోని శేకల్ల గ్రామ శివారులో గుర్తు తెలియని వ్యక్తి నిర్లక్ష్యంగా నిప్పంటించడంతో మంటలు వేగంగా వ్యాపించి పలు ఎకరాల వ్యవసాయ భూములకు వ్యాపించాయి. మంటలు సమీపంలోని నివాస గృహాల వరకు చేరుకోవడంతో గ్రామ ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు.సమాచారం అందుకున్న వెంటనే బ్లూ కోల్ట్ విధులు నిర్వహిస్తున్న పోలీస్ కానిస్టేబుల్ సంబెట శేఖర్ ఘటన విషయాన్ని ఎస్సై బుగ్గారం జి. సతీష్ కి తెలియజేయగా, వారి ఆదేశాల మేరకు పోలీస్ కానిస్టేబుల్ సంబెట శేఖర్ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని తన సమయస్ఫూర్తితో, గ్రామస్తుల సహకారంతో మంటలను అదుపులోకి తీసుకువచ్చి పూర్తిగా ఆర్పివేశారు. పోలీసుల తక్షణ స్పందన, గ్రామస్తుల సహకారంతో పెద్ద ప్రమాదం తప్పి, ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా అదుపులో ఉండి ప్రశాంతంగా ఉంది.

**"ప్రజలకు విజ్ఞప్తి"**

వేసవి కాలంలో పొలాలు, గడ్డి ప్రాంతాలు మరియు ఖాళీ స్థలాల్లో నిర్లక్ష్యంగా నిప్పంటించవద్దు. అగ్ని ప్రమాదాలు సంభవించి ప్రజా, వ్యక్తిగత ఆస్తులకు నష్టం కలిగే అవకాశం ఉంది. అగ్ని ప్రమాదాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించండి. గమనిక: నిర్లక్ష్యంగా నిప్పంటించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని, సంబంధిత శాఖ చే రూ.5,000/- వరకు జరిమానా విధించబడును.

## అమెరికాది..కాలం చెల్లిన కల

అణు నిరాయుధీకరణపై కిమ్ జోంగ్ ఉన్ సోదరి

ఉత్తర కొరియాను అణ్వాయుధ రహిత దేశంగా మారుస్తామంటూ అమెరికా చేసిన ప్రకటనపై కిమ్ జోంగ్ ఉన్ సోదరి కిమ్ యో జోంగ్ ఘాటుగా స్పందించారు. 'అమెరికాలో కొందరు అధికారులు వాస్తవాలకు దూరమైన, కాలం చెల్లిన తమ కలల నుండి బయటపడలేకపోయారు' అని ఆమె అన్నారు. ఉత్తర కొరియా తన అణ్వాయుధ కార్యక్రమాన్ని మరింత విస్తరిస్తుందని ఆదివారం ఆమె స్పష్టం చేశారు. అమెరికా ప్రకటనను తప్పుడు సమాచారంగా పేర్కొన్నారు. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ఉత్తర కొరియా పర్యటనకు ఒక రోజు ముందు ఆమె నుంచి ఈ ప్రకటన వెలువడటం గమనార్హం.



# సామాన్యులకు అందని ద్రాక్షలా గ్యాస్, సిలిండర్ రేట్లు

### అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ నాయకుల నిరసన

**హుస్నాబాద్ జూన్ 07 ప్రజా తీర్పు**

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలకు నిరసనగా ఆందోళన చేపట్టారు. పెరుగుతున్న ఇంధన ధరలు సామాన్య ప్రజలపై తీవ్ర భారం మోపుతున్నాయని ఆరోపిస్తూ రోడ్డుపై వంట పొయ్యి ఏర్పాటు చేసి వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. గ్యాస్ సిలిండర్ ధరలు సామాన్యులకు అందని ద్రాక్షలా మారాయని, పెరుగుతున్న ధరలతో మధ్యతరగతి, పేద కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని కాంగ్రెస్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే మరింత పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పోలీసులు పరిస్థితిని పర్యవేక్షించారు.

## చెరువుల మట్టి రవాణాపై నియంత్రణ కరువు.. అక్రమ రవాణాపై చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ఐ డిమాండ్

**మంథని, జూన్ 07 (ప్రజాతీర్పు)**





మంథని పట్టణంలోని అయ్యగారి చెరువు, రావుల చెరువు, అలాగే మంథని మండలంలోని కన్నాల చెరువుల నుంచి మట్టి రవాణాలో అక్రమాలు జరుగుతున్నాయని డీవైఎఫ్ఐ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఆరోపించారు. చెరువుల సుందరీకరణ, ఆధునీకరణ పనుల పేరుతో తవ్వుతున్న మట్టిని రైతుల వ్యవసాయ భూములకు మాత్రమే తరలించాలనే నిబంధనలు ఉన్నప్పటికీ, వాటిని ఉల్లంఘిస్తూ కొందరు కాంట్రాక్టర్లు ఇటుక బట్టీలు, ప్రైవేట్ నిర్మాణాలు, రోడ్ల పనులు, డ్రైనేజీ నిర్మాణాలు తదితర అవసరాలకు తరలిస్తున్నారని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ జారీ చేసిన మార్గదర్శకాలను రెవెన్యూ, సాగునీటి శాఖ అధికారులు సమర్థవంతంగా అమలు చేయడంలో విఫలమవుతున్నారని విమర్శించారు. అనుమతులకు మించి అధిక లోడుతో మట్టి తరలింపు జరుగుతోందని, రాత్రి వేళల్లో కూడా ఎటువంటి రసీదులు, ఫోటోగ్రఫీ లేకుండా ట్రాక్టర్లు, టిప్పర్ల ద్వారా మట్టి డంపింగ్ జరుగుతోందని తెలిపారు. గతంలో కూడా మంథని ప్రాంతంలో ఇలాంటి అక్రమ మట్టి రవాణాపై పలు ఫిర్యాదులు, వార్తా కథనాలు వెలువడినప్పటికీ సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. కొదురుపాక, రాయకుంట, ముత్తారం చెరువుల నుంచి మట్టి తరలింపునకు అనుమతులు పొందిన ఇటుక బట్టీలకే పరిమితంగా మట్టి సరఫరా జరగాల్సి ఉండగా, ఇతర ప్రాంతాలకు కూడా అక్రమంగా మట్టి తరలిస్తున్నారని పేర్కొన్నారు. అనుమతుల్లో పేర్కొన్న నిబంధనలను ఉల్లంఘిస్తూ చెరువుల్లో జెసిబిలతో అధికంగా తవ్వకాలు నిర్వహించి, లారీలు, ట్రాక్టర్ల ద్వారా మట్టిని అక్రమంగా డంపింగ్ చేస్తున్న వారిపై రెవెన్యూ, మైనింగ్, సాగునీటి శాఖలు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే అక్రమ మట్టి నిల్వలను గుర్తించి, సంబంధిత టిప్పర్లు, యంత్రాలను సీజ్ చేసి బాధ్యులపై కఠిన చర్యలు చేపట్టాలని కోరారు.



## 16 సంవత్సరాల తర్వాత కలుసుకున్న జెడ్పీహెచ్ఎస్ తాండూర్ 2010 బ్యాచ్ విద్యార్థులు

**(దండే భూమన్న ప్రజా తీర్పు మంచిర్యాల జిల్లా ప్రతినిధి) జూన్ 07**

తాండూర్: జెడ్పీహెచ్ఎస్ తాండూర్‌లో 2010 సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు 16 సంవత్సరాల అనంతరం ఆత్మీయ సమ్మేళనంలో కలుసుకున్నారు. ఈ సందర్భంగా బాల్య స్నేహితులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ పాఠశాల రోజుల మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. పాఠశాలలో గడిపిన ఆనంద క్షణాలు, ఉపాధ్యాయుల బోధనలు, సహచర విద్యార్థులతో ఉన్న అనుబంధాన్ని నెమరువేసుకుంటూ తమ జీవిత ప్రయాణాలను పరస్పరం పంచుకున్నారు. ప్రస్తుతం వివిధ రంగాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు16 సంవత్సరాల తర్వాత మళ్లీ ఒకేచోట కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని, ఇలాంటి ఆత్మీయ సమ్మేళనాలు స్నేహ బంధాలను మరింత బలోపేతం చేస్తాయని పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు.

# 4 లగ్జరీ ఇండ్లు, 13 ప్లాట్లు, రూ.2 కోట్ల నగదు



నెలకు రూ. 6 వేల జీతంతో ప్రభుత్వ ఉద్యోగాన్ని ప్రారంభిం చిన ఒడిశాకు చెందిన వైకుంఠనాథ్ బెహరా అక్రమా స్తుల్ని చూసి అధికారులు అవాక్కయ్యారు. కందమాల్ జిల్లాలోని బలిగూడలోని ఇంటిగ్రేటెడ్ ట్రైబల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ (ఐటీడీఏ)లో అసిస్టెంట్ ఇంజినీరుగా పనిచేస్తున్న ఆయనపై పలు అవినీతి ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో, భువనేశ్వర్‌లోని ప్రత్యేక న్యాయమూర్తి(విజిలెన్స్) సెర్చ్ వారెంట్ జారీ చేశారు. విజిలెన్స్ అధికారులు తొమ్మిది ప్రాంతాల్లో ఏకకాలంలో దాడులు చేశారు. ఈ తనిఖీల్లో అధికారులు ఐదు బహుళ అంతస్థుల భవనాలు, 13 స్థలాలు, బంగారు ఆభరణాలు, బ్యాంకు లాకర్ల నుంచి రూ.రెండు కోట్ల నగదు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఆస్తుల విలువ కొన్ని కోట్లు ఉంటుందని, ఇటీవలి కాలంలో ఆదాయానికి మించిన ఆస్తుల కేసుల్లో ఇంత భారీ మొత్తం స్వాధీనం చేసుకోవడం ఇదేనని అధికారులు తెలిపారు.

# రాజీవ్ గృహకల్పలో జ్ఞానమాల కార్యక్రమం ఘనంగా అంబేద్కర్, జ్యోతిరావు పూలే ఆశయాలను ఆచరించాలని పిలుపు

**(వినోద్, ప్రజాతీర్పు,మేడ్చల్) జూన్ 07**



మేడ్చల్ జిల్లా, కీసర సర్కిల్, దమ్మాయిగూడ డివిజన్, బండ్లగూడ, దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీలో దళిత, కార్మిక, మాల మహానాడు సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన జ్ఞానమాల కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ నాయకుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మాట్లాడుతూ, అంబేద్కర్ మరియు జ్యోతిరావు పూలే సమాజంలో సమానత్వం, విద్య, సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. వారి ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టి సమాజాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. విద్య, చైతన్యం, సంఘటిత శక్తి ద్వారానే బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి సాధ్యమవుతుందని పేర్కొంటూ, యువత సామాజిక బాధ్యతతో ముందుకు రావాలని సూచించారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ సామాజిక సమానత్వం కోసం కృషి చేయాలని కోరారు. అనంతరం ఇటీవల పదవిని స్వీకరించిన సందర్భంగా వివిధ దళిత, కార్మిక, సామాజిక సంఘాల నాయకులు ఆయనను ఘనంగా సన్మానించి శాలువాతో సత్కరించారు. ప్రజా సేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో సామాజిక న్యాయం, విద్యా ప్రాధాన్యత, దళితుల అభివృద్ధి, రాజ్యాంగ పరిరక్షణ వంటి అంశాలపై చర్చలు జరిగాయి. నాయకులు, కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్, పూలే ఆశయాలను గ్రామస్థాయికి తీసుకెళ్లాలని సంకల్పించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, మాల మహానాడు సభ్యులు, మహిళలు, యువత, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన "ఆత్మ గౌరవ సభ"

**కుత్బుల్లాపూర్, జూన్ 7 (ప్రజా తీర్పు)**

భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మ గౌరవ సభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సూరారం మాజీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ మరియు డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధిలో భవన నిర్మాణ కార్మికుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఎండ, వాన, చలి అనే తేడా లేకుండా కష్టపడి పనిచేస్తూ సమాజ నిర్మాణంలో భాగస్వాములు అవుతున్న కార్మికులు దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలని కొనియాడారు. కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై సభలో సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యంగా కార్మిక సంక్షేమ పథకాల అమలు, ఆరోగ్య భద్రత, ప్రమాద బీమా, పిల్లల విద్య, వృద్ధాప్య పెన్షన్లు, ఉపాధి అవకాశాల పెంపు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రభుత్వాలను కోరారు. డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ మాట్లాడుతూ, కార్మికుల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ తమ వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. కార్మికుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. కార్మికుల ఆత్మగౌరవాన్ని కాపాడే విధంగా సమాజంలోని ప్రతి ఒక్కరూ వారికి గౌరవం ఇవ్వాలని పిలుపునిచ్చారు. సూరారం మాజీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ మాట్లాడుతూ, కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల ప్రయోజనాలు ప్రతి అర్హుడికి చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు, కార్మికులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## జూలై 5 న రాజ్యాధికార పార్టీ సమరబేరి భువనగిరి కి రావాలని పిలుపు

**(దండే భూమన్న ప్రజా తీర్పు మంచిర్యాల జిల్లా ప్రతినిధి) జూన్ 07**

నస్పూర్ మండల కేంద్రంలోని సీసీసీ కార్నర్ లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ నస్పూర్ మండల అధ్యక్షులు బూర రవీందర్ ఆధ్వర్యంలో కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా నాయకులు మహేష్ వర్మ పాల్గొని, జులై 5న భువనగిరి లో నిర్వహించనున్న రాజ్యాధికార సమరభేరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. మహేష్ వర్మ మాట్లాడుతూ..తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో రాజ్యాధికార సాధనకై సమరశంఖం పూరించేందుకు ఉద్యమాల పోరుగడ్డ అయిన భువనగిరిలో "బెల్లి లలితా ప్రాంగణం"లో లక్షలాదిమంది బహుజనులతో, తెలంగాణ రాజ్యాధికార పార్టీ సారథ్యంలో, తీన్మార్ మల్లన్న గారి నాయకత్వంలో రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా సభ నిర్వహించడం జరుగుతుంది. ఈ సభ విజయవంతంలో బహుజనులు పెద్దఎత్తున పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న 18మండలాల్లో ఉన్న బహుజన మేధావులు ముందుకు రావాలని కోరారు. రానున్నది బీసీల రాజ్యమే అని అన్నారు. అధికారం, ఆత్మగౌరవం, వాటా నినాదంతో యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ, తీన్మార్ మల్లన్న ద్వారానే బహుజనుల అజ్యాధికారం వస్తుందని, మహనీయుల ఆశయాలకు అనుగుణంగా సామాజిక తెలంగాణ నిర్మాణం చేసుకుందామని, ఇందులో ప్రతిఒక్కరు భాగస్వాములు కావాలని జిల్లా నాయకులు మహేష్ వర్మ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పడాల శివతేజ, నస్పూర్ మండల నాయకులు బొంగోని విద్యాసాగర్, రమేష్ పాల్గొన్నారు.

# యూపీలో చీంటీ జనతా పార్టీ స్థాపించిన బీజేపీ మాజీ నేత





దేశంలో కీటకాల పేర్లతో పార్టీల ఆవిర్భావ ధోరణి ప్రారంభమైంది. ఇటీవల కాక్రోచ్ జనతా పార్టీ పేరుతో ఒక పార్టీ ఏర్పడి సంచలనం సృష్టించగా, తాజాగా యూపీలోని మీరట్‌లో చీంటీ జనతా పార్టీ (చీమల ప్రజా పార్టీ) ప్రారంభమైంది. మూడు దశాబ్దాల పాటు బీజేపీలో పనిచేసిన మాజీ నేత అనూప్ రాఘవ్ ఒక అసాధారణ పేరుతో ఈ పార్టీని స్థాపించారు. ప్రస్తుత రాజకీయ వ్యవస్థ వల్ల పరిష్కారం కాకుండా ఉన్న అట్టడుగు వర్గాలు, సామాన్య పౌరుల కష్టాలను తీర్చడానికి ఈ పార్టీని ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు. కఠిన శ్రమ, క్రమ శిక్షణ, ఐక్యత, పట్టుదలకు ప్రతిరూపం చీమని, ఈ లక్షణాలను స్ఫూర్తిగా తీసుకుని తన పార్టీకి చీంటీ జనతా పార్టీ అని నామకరణం చేసినట్టు ఆయన చెప్పారు. అట్టడుగు వర్గాల గొంతును వినిపించే వేదికగా తమ పార్టీ ఉంటుందన్నారు. 2027లో జరిగే యూపీ అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ పోటీ చేస్తుందని తెలిపారు.

# సిప్ బూమ్ తగ్గిందా..!

గత ఏడాదిగా ప్రపంచ వ్యాప్తంగా స్టాక్ మార్కెట్లు సవాళ్లనే ఎదుర్కొంటున్నాయి. అమెరికా-ఇరాన్ సంఘర్షణతో పరిస్థితులు మరింత దిగజారాయి. అంతర్జాతీయ వృద్ధి ఆందోళనకరంగా మారడంతో మదుపరి సెంటిమెంట్ దెబ్బతింటున్నది. భారతీయ ఈక్విటీల్లోనూ ఇది కనిపిస్తున్నది. మార్కెట్ ఒడిదుడుకులు, మందగించిన రాబడుల వల్ల చాలామంది రిటైల్ మదుపర్లు అసంతృప్తికి లోనవుతున్నారు. ఇంకా చెప్పాలంటే తమ పెట్టుబడి వ్యూహాలపైనే పునరాలోచనలోపడ్డారు. మ్యూచువల్ ఫండ్ పెట్టుబడుల్లో సిప్ ఉపసంహరణల ప్రభావం స్పష్టంగా కనిపిస్తున్నది. తాజా వివరాల ప్రకారం.. గడిచిన రెండేండ్లకుపైగా కాలంలో నిఫ్టీ 50లో సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ల (సిప్) ద్వారా పెట్టుబడి పెట్టిన మదుపర్లు 2.56 శాతం నష్టాలను చవిచూశారు. అలాగే నిఫ్టీ 500తో అనుసంధానమైన సిప్‌లలో పెట్టుబడుల ద్వారా వచ్చిన రాబడులు కేవలం 0.83 శాతమే. ఈ క్రమంలో సిప్‌లను మూసేస్తున్నవారి సంఖ్య పెరుగుతున్నది. అంతేగాక కొత్తగా వచ్చేవారి సంఖ్య కూడా తగ్గుతున్నది. మార్కెట్ అనిశ్చిత పరిస్థితుల నడుమ ఇది రిటైల్ ఇన్వెస్టర్లలో అప్రమత్తతను సూచిస్తున్నది. ఈ ఏడాది ఏప్రిల్‌లో మ్యూచువల్ ఫండ్ ఇండస్ట్రీ ట్రెండ్‌ను గమనిస్తే.. కొత్త సిప్ రిజిస్ట్రేషన్ల కంటే ఉన్న సిప్ ఖాతాల ఉపసంహరణలే ఎక్కువగా కనిపించాయి. ఏప్రిల్‌లో దాదాపు 2,95,000 కొత్త ఇన్వెస్టర్లు మ్యూచువల్ ఫండ్స్‌లో చేరారు.

# ఒడిదుడుకుల్లోనే పయనం!




దేశీయ స్టాక్ మార్కెట్లు ఈ వారం కూడా ఒడిదుడుకుల్లోనే పయనించవచ్చు. మిడిల్ ఈస్ట్‌లో ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టకపోవడం.. మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీస్తున్నది. దీనికితోడు వర్షాభావ పరిస్థితులు, ఈ ఆర్థిక సంవత్సరానికి (2026-27)గాను దేశ జీడీపీ 1.1 శాతం తగ్గి 6.6 శాతానికే పరిమితం కావచ్చన్న రిజర్వ్ బ్యాంక్ అంచనాలు కొనుగోళ్లను ఆటంకపర్చే వీలున్నది. అంతకుముందు వారంతో పోల్చితే గత వారం సెన్సెక్స్ 532.40 పాయింట్లు లేదా 0.71 శాతం కోల్పోయి 74,243.34 దగ్గర ఆగింది. నిఫ్టీ 181.05 పాయింట్లు లేదా 0.76 శాతం పడిపోయి 23,366.70 వద్ద నిలిచింది. ఈ క్రమంలో ఈ వారంలోనూ మదుపర్లు అమ్మకాలకు పెద్దపీట వేయవచ్చన్న అంచనాలు వినిపిస్తున్నాయి. అయితే గత శుక్రవారం ఆర్బీఐ వడ్డీరేట్లను యథాతథంగా ఉంచడం, విదేశీ పెట్టుబడులకు ఊతమిచ్చే నిర్ణయాలు రావడం, గత ఆర్థిక సంవత్సరానికి (2025-26)గాను దేశ జీడీపీ 7.7 శాతానికి పెరుగడం వంటివి పెట్టుబడులకు దోహదం చేయవచ్చన్న అభిప్రాయాలూ వ్యక్తమవుతున్నాయి. కరెన్సీ మార్కెట్‌లో రూపీ పెరిగితే.. బ్యాంకింగ్, ఆటో, రియల్టీ, ఎఫ్ఎంసీజీ షేర్లు ఆకర్షణీయంగా కనిపించవచ్చు. కాగా, పశ్చిమాసియాలో సంక్షోభ పరిస్థితులు దిగజారిగితే క్రూడాయిల్ రేట్లు పరుగులు పెట్టే అవకాశాలున్నాయి. ఇది చమురు, సహజ వాయువు ఆధారిత రంగాల్లో అమ్మకాల ఒత్తిడికి దారితీయగలదు. అయితే అమెరికా-ఇరాన్ మధ్య శాంతి స్థాపనకు అడుగులు పడితే మార్కెట్లకు ఉత్సాహమే. తగ్గే ముడి చమురు ధరలు కలిసొస్తాయి. ఇక గ్లోబల్ స్టాక్ మార్కెట్ల తీరుతెన్నులు, డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ, విదేశీ మదుపర్ల పెట్టుబడులు ప్రాధాన్యతను కలిగి ఉంటాయి. అమ్మకాల ఒత్తిడి కనిపిస్తే నిఫ్టీకి 23,100 పాయింట్ల స్థాయి కీలకమైనదనుకోవచ్చు. దీనికి దిగువన ముగిస్తే 23,000 పాయింట్ల స్థాయిని మద్దతుగా చెప్పుకోవచ్చని అత్యధిక నిపుణుల మాట. సూచీలు పరుగందుకుంటే ఈ వారం నిఫ్టీ 23,600-23,800 పాయింట్ల స్థాయికి వెళ్లవచ్చునీ చెప్తున్నారు.



# ఈ 5 ఆహారాలు తీసుకుంటూ ఉంటే చాలు...!

కాలంతో పాటూ వాతావరణంలో కూడా మార్పు చోటు చేసుకుంటుంది. చలికాలం వచ్చినప్పుడు, చలికాలం నుండి వేసవి కాలం మొదలైనప్పుడు వాతావరణ మార్పుల వల్ల వివిధ రకాల అనారోగ్య సమస్యలు వస్తాయి. ఈ సీజనల్ సమస్యలు తాత్కాలికమే అయినా చాలా ఇబ్బంది పెడతాయి. వీటిని సమర్థవంతంగా ఎదుర్కోవాలంటే వీటికి ధీటైన ఆహారాలు తీసుకోవాలి. వసంతకాలం వల్ల ఎదురయ్యే సీజనల్ సమస్యలను ఎదుర్కోవడానికి తీసుకోవాల్సిన సూపర్ ఫుడ్స్ వైపు ఓ లుక్కేస్తే..

**పాలకూర..**

పాలకూరలో రోగనిరోధక శక్తిని పెంచే గుణాలు పుశ్కలంగా ఉంటాయి. విటమిన్ ఎ, సి, ఇ, అలాగే యాంటీఆక్సిడెంట్లు, బీటా కెరోటిన్ పుష్కలంగా ఉంటాయి. ఈ పోషకాలు అంటువ్యాధులతో పోరాడటానికి, మొత్తం రోగనిరోధక పనితీరుకు తోడ్పడతాయి. పాలకూరను సూప్, సలాడ్, పప్పు ఇలా.. ఏ రూపంలో తీసుకున్నా మంచి ఆరోగ్య ప్రయోజనాలుంటాయి.

**స్ట్రాబెర్రీలు..**

స్ట్రాబెర్రీలు కేవలం రుచిగా ఉండటమే కాదు.. వీటిలో విటమిన్-సి కూడా పుష్కలంగా ఉంటుంది. ఇది తెల్లరక్తకణాల అభివృద్ధికి దోహదపడుతుంది. స్ట్రాబెర్రీలలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, ఫ్లేవనాయిడ్లు రోగనిరోధక శక్తిని పెంచుతాయి. వీటిని నేరుగానే తినవచ్చు.

**బ్రోకలీ..**

క్రూసిఫరస్ జాతికి చెందిన బ్రోకలి పోషకాలకు పవర్ హౌస్. బ్రోకలీలో విటమిన్-ఎ, సి, ఇ ఉన్నాయి. అలాగే ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇది యాంటీ ఇన్ఫ్లమేటరీ, రోగనిరోధకశక్తి గుణాలకు ప్రసిద్ధి చెందిన సల్ఫోరాఫేన్ ను కలిగి ఉంటుంది. ఇది సహజంగా రోగనిరోధక వ్యవస్థను బలంగా మార్చుతుంది.

**వెల్లుల్లి..**

వెల్లుల్లి వంటలకు రుచిని, సువాసనను మాత్రమే కాదు.. బోలెడు ఆరోగ్య ప్రయోజనాలను కూడా కలిగిస్తుంది. వెల్లుల్లిలో అల్లిసిన్ సమ్మేళనాలు ఉంటాయి. ఇవి యాంటీ మైక్రోబయల్, రోగనిరోధక శక్తిని పెంచే లక్షణాలు కలిగి ఉంటాయి. వెల్లుల్లిని క్రమం తప్పకుండా తీసుకుంటే జలుబు, ఫ్లూ, దగ్గు వంటి సీజనల్ సమస్యలు చాలా ఈజీగా తగ్గుతాయి. పైగా రోగనిరోధక శక్తిని కూడా బలంగా మార్చుతుంది.

**అస్పరాగస్..**

అస్పరాగస్ చలికాలం తరువాత బాగా అందుబాటులోకి వస్తుంది. ఇందులో విటమిన్-ఎ, సి, కె తో పాటూ ఫోలేట్, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ఇవి రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేస్తాయి. అంతేకాకుండా అస్పరాగస్ లో ప్రీబయోటిక్ ఫైబర్లు ఉంటాయి. ఇవి కూడా రోగనిరోధక శక్తి బలపరచడంలో సహాకరంగా ఉంటాయి.













# ఉదయాన్నే కాఫీ తాగే అలవాటుందా?

కాఫీ ఓ మంచి ఎనర్జీ డ్రింక్ అని చెప్పవచ్చు. చాలామందికి ఉదయాన్నే కాఫీ తాగందే ఓ పనులు మొదలు పెట్టే అలవాటు ఉండదు. కొందరు తలనొప్పిగా అనిపించినా, నీరసంగా ఉన్నా కాఫీ తాగి రిలాక్స్ అవుతారు. అయితే ఉదయాన్నే ఖాళీ కడుపుతో కాఫీ తాగడం ఎంతవరకు మంచిది అనే విషయం గురించి అడపాదడపా చర్చలు సాగుతుంటాయి. ఉదయాన్నే కాఫీ తాగడం వల్ల నష్టాలుంటాయని ఆహరనిపుణులు అంటున్నారు. కాఫీని ఉదయాన్నే తాగడం వల్ల కలిగే నష్టాలేంటి? ఓ లుక్కేస్తే.. కెఫిని ఉద్దీపన చెందిస్తుంది. చురుగ్గా ఉండటంలో తోడ్పడుతుంది. కాఫీలో కెఫీన్ కంటెంట్ బాగుంటుంది. ఉదయాన్నే ఖాళీ కడుపుతో కాఫీని తాగితే అది ఆందోళన సమస్యకు దారితీస్తుంది.కాఫీ ఆమ్ల స్వభావం కలిగి ఉంటుంది. కెఫీన్ ఎక్కువగా ఉండటం, ఆమ్ల స్వభావం కలిగి ఉండటం రెండింటి వల్ల కాఫీని ఉదయాన్నే ఖాళీ కడుపుతో తాగితే అది క్రమంగా పెప్టిక్ అల్సర్, యాసిడ్ రిఫ్లక్స్ వంటి సమస్యలకు దారితీస్తుంది. ఇది జీర్ణాశయ సమస్యలకు కూడా కారణం అవుతుంది. ప్రకోప ప్రేగు



సిండ్రోమ్ లేదా ఇన్ఫ్లమేటరీ ప్రేగు వ్యాధి వంటి జీర్ణసంబంధ సమస్యలతో ఇబ్బంది పడుతున్నవారు ఖాళీ కడుపుతో కాఫీని అస్సలు తాగకూడదు. ఇది జీర్ణ సంబంధ సమస్యలు, విరేచనాలు, పొత్తి కడుపు తిమ్మిరి మొదలైన సమస్యలను కలిగిస్తుంది.కాఫీలో టానిన్లు ఉంటాయి. ఇవి ఐరన్, కాల్షియంతో సహా కొన్ని రకాల ఖనిజాలు, విటమిన్లు, పోషకాలను గ్రహించడంలో ఆటంకం కలిగిస్తాయి. ఖాళీ కడుపుతో కాఫీ తాగడం వల్ల రోజులో తీసుకునే ఆహారంలో పోషకాలు శరీరానికి అందడంలో ఇబ్బంది కలుగుతుంది. ఇది కాలక్రమేణా పోషకాహార లోపానికి దారితీస్తుంది.అడ్రినల్ గ్రంథుల నుండి ఒత్తిడి హార్మోన్ అయిన కార్టిసాల్ విడుదల అవుతుంది. ఖాళీ కడుపుతో కాఫీ తాగితే ఈ హార్మోన్ ఎక్కువ విడుదల అయ్యి ఒత్తిడి స్థాయిలు పెరిగే అవకాశం ఉంటుంది.కెఫిన్ ఉదయాన్నే తీసుకుంటే ఇన్సులిన్ సెన్సిటివిటీని, గ్లూకోజ్ జీవక్రియను ప్రభావితం చేస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలు వేగంగా పెరిగేలా చేస్తుంది. చక్కెర స్థాయిలు క్రాష్ అవ్వడానికి దారితీస్తుంది.కెఫిన్ మూత్రం ఉత్పత్తిని ప్రేరేపిస్తుంది. శరీరంలో తేమ శాతం కోల్పోవడానికి దారితీస్తుంది. శరీరం డీహైడ్రేషన్ కు గురయ్యేలా చేస్తుంది. ఇది తలనొప్పి, మైకం, అలసట వంటి సమస్యలు సృష్టిస్తుంది.

# మైగ్రెయిన్‌తో బాధపడుతున్నా? ఆ చికిత్స కరెక్టేనా?





మైగ్రెయిన్ పరీక్షల్లో బయటపడే సమస్య కాదు కాబట్టి, లక్షణాలను బట్టి, తీవ్రతలను బట్టి ఆ నొప్పిని అదుపులో ఉంచే చికిత్సను ఎంచుకోవలసి ఉంటుంది. ఈ పార్శ్వపు నొప్పి ఎంత తరచుగా వేధిస్తోంది, ఎంత తీవ్రంగా ఉంటోంది... మొదలైన అంశాల ఆధారంగా చికిత్స చేయవలసి ఉంటుంది. కేవలం నొప్పిని తగ్గించడమే కాకుండా, తరచూ తిరగబెట్టకుండా చేసే మందులు హోమియోపతిలో ఉన్నాయి. కొంత మందిలో ఈ మందులు మైగ్రెయిన్‌ను శాశ్వతంగా అరికడతాయి. అలాగే ఈ చికిత్సలో భాగంగా మైగ్రెయిన్‌తో పాటు అనుబంధంగా ఇతర ఆరోగ్య సమస్యలకు కూడా కలిపి చికిత్స అందించడం వల్ల మెరుగైన ఫలితాలు సాధించవచ్చు. అయితే ఈ మందులను వైద్యుల సలహా మేరకే వాడుకోవాలి. హోమియోలో మైగ్రెయిన్‌కు ఉపయోగపడే మందులు ఇవే!

బెలడోన: అకాసాత్తుగా తీవ్రమైన నొప్పి మొదలై, కళ్లు, ముఖం ఎర్రబడతాయి. వెలుతురు చూడలేరు.
బ్రయోనియా: ఏమాత్రం కదిలినా తలనొప్పి ఎక్కవవుతూ ఉంటుంది. వెలుతురు, శబ్దం భరించలేరు. అతి దాహం ఉంటుంది. తలను అదిమినట్టు పట్టుకుంటే ఉపశమనంగా ఉంటుంది. జెల్సిమియం: తల బరువుగా ఉండడం, మెడ వెనక భాగం నుంచి నొప్పి మొదలవడం, తలలో పోట్లు, కళ్ల ముందు మెరుపులు కనిపించడం శాంగ్వినేరియా: కుడి వైపు తల నొప్పి, మెనోపాజ్ దశకు చేరుకున్న స్త్రీలలో కనిపిస్తుంది. స్పైజీలియా: ఎడం వైపు తల నొప్పి, గుండె దడ ఐరిస్ వర్స్: తల కుడి భాగంలో నొప్పి, చెవి, కణతలు పగిలిపోతున్నంత బాధ, నొప్పి సూర్యోదయంతో మొదలై, సూర్యాస్తమయంతో ఉపశమనం పొందుతారు. తూజా: ఎడమ కణతలో, తలలో నొప్పి, తలపై మేకులు గుచ్చినంత బాధ, వికారంలాక్ కేన్: తల నొప్పి ఎడమ నుంచి కుడికి, కుడి నుంచి ఎడమకు మారుతూ ఒటుంది.ఇగ్నీషియా: కోపం, దిగులు, దుర్వార్తలు తెలియగానే మొదలయ్యే తలనొపికాక్యులస్: ప్రయాణంతో వచ్చే తలనొప్పి, కాలీ ఫాస్, డామియానా, ఇపెకాక్ మొదలైన మందులతో కూడా ఫలితం ఉంటుంది.

# మధుమేహులు ఈ పండ్లు తీసుకుంటే ఆరోగ్యానికి మేలు

ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందిని మధుమేహం బాధిస్తోంది. అనారోగ్యకర జీవనశైలి, వంశపారంపర్యంగా ఇలా కారణమేదైనా మధుమేహం ఎందరినో వెంటాడుతోంది. మధుమేహం బారినపడితే దీన్ని రివర్స్ చేయలేకున్నా సరైన నిర్ణయాలు, ఆరోగ్యం, వ్యాయామం ద్వారా అదుపులో ఉంచుకోవచ్చు. మధుమేహ నియంత్రణలో ఆహారం కీలక పాత్ర పోషిస్తుందని వైద్యులు చెబుతుంటారు.మన ఆహారంలో ఏం చేర్చుకోవాలి, వేటికి దూరంగా ఉండాలనే దానిపై మధుమేహులకు పూర్తి అవగాహన ఉండాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఇక ప్రతిరోజూ ఓ యాపిల్ తింటే వైద్యుడికి దూరంగా ఉండవచ్చనే నానుడి మధుమేహం విషయంలోనూ సరైనదే అంటారు వైద్య నిపుణులు. యాపిల్‌లో ఫైబర్ అధికంగా ఉండటంతో ఇది మధుమేహంతో బాధపడేవారికి మేలు చేస్తుంది. యాపిల్ తీసుకోవడంతో శరీరంలో తక్షణమే బ్లడ్ షుగర్ లెవెల్స్ పెరగవు.అయితే మితంగా తీసుకుంటే దీని సత్ఫలితాలు పొందవచ్చు. ఇక యాపిల్‌తో పాటు తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ కలిగిన జామ పండ్లను తీసుకోవచ్చు. తొక్క తీసి జామ పండ్లను తీసుకుంటే మెరుగైన ఫలితాలు వస్తాయని నిపుణులు సూచిస్తున్నారు. యాపిల్, జామతో పాటు మధుమేహులు ఆరెంజ్, కివీ పండ్లను తీసుకోవచ్చు. మరోవైపు మధుమేహంతో బాధపడేవారు మామిడి, లిచి, ద్రాక్ష, అరటి పండ్లకు దూరంగా ఉండాలని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు.



Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020